Crime Mirror
QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
24-11-2024
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక: 14

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



## జార్ఖండ్‌లో మళ్లీ సత్తా చాటిని హేమంత్ సోరెన్

### జార్ఖండ్‌లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తారుమారు

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** మహారాష్ట్ర, ఝూర్ఖండ్ శాసనసభల ఎన్నికల ఫలితాలు శనివారం వెల్లడయ్యాయి. మహారాష్ట్రలో అధికార మహాయుతి కూటమి అఖండ విజయం సాధించింది. ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి కనీస పోటీ ఇవ్వలేకపోయింది. అటు ఝూర్ఖండ్‌లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు భిన్నంగా జేఎంఎం కూటమి జోరు ప్రదర్శించింది. ఈ క్రమంలో ఈ రెండు పార్టీలు మరోమారు ప్రభుత్వాలను ఏర్పాటు చేయడం ఖాయమైంది.

2లో



## వయనాడ్‌లో భారీ విజయం సాధించిన ప్రియాంక

- తొలిసారి లోక్‌సభలో అడుగుపెడుతున్న చెల్లి
- అన్న రాహుల్ మెజార్టీని దాటేసి రికార్డ్ మెజార్టీ
- రికార్డె మెజార్టీపై సిఎం రేవంత్ హర్షం

**వయనాడ్,(క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంకగాంధీ తొలి అడుగులోనే విజయఢంకా మోగించారు. వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికలో భారీ విజయాన్ని దక్కించుకున్నారు.

# 'మహా' విజయం

### బీజేపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన విజయోత్సవాల్లో ప్రధాని నరేంద్ర మోదీ

### మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ భారీ విజయం.. మహాయుతికి 80% పైగా సీట్లు


- మరాఠా గడ్డపై 90% స్ట్రైక్‌రేట్‌తో బీజేపీ సునామీ
- మహాయుతిని గట్టెక్కించిన ఎన్నికల ముందు పథకాలు
- మహిళలు, రైతులు, మరాఠాలు, యువత ఓటు దానికే
- దేవేంద్ర ఫడణవీసే సీఎం.. డిప్యూటీగా శిందే?
- రేపు బీజేపీఎల్పీ భేటీ.. 26న కొత్త సీఎం ప్రమాణం
- కాంగ్రెస్ నేతృత్వంలోని ఎంవీఏకు ఘోర పరాభవం
- శాసనసభలో ప్రతిపక్ష పార్టీ హెూదాకూ దూరమే
- ప్రధాన పార్టీలుగా శివసేన, ఎన్సీపీ చీలిక పక్షాలు
- ముగిసిన శరద్ పవార్ శకం.. ఉద్ధవ్ థాక్రే దారెటు!?
- మజ్లిస్ ఒక చోట గెలుపు.. 4 చోట్ల ద్వితీయ స్థానం
- వందేళ్ల కాంగ్రెస్ పార్టీ.. మరాఠా యోధుడు





మహారాష్ట్రపై కాషాయజెండా నిండుగా రెపరెపలాడింది. హెూరాహెూరీగా సాగిన అసెంబ్లీ ఎన్నికల పోరులో బీజేపీ సారథ్యంలోని మహాయుతి ఘనవిజయం సాధించింది. ఏకంగా నాలుగింట మూడొంతుల సీట్లు ఒడిసిపట్టింది! అధికార కూటమి దెబ్బకు కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్ష మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ) కూటమి కకావికలమైంది.

ప్రధాన ప్రతిపక్ష హెూదాకు కావాల్సిన 29 స్థానాలు విపక్షాల్లో ఏ పార్టీకీ దక్కకపోవడం విశేషం. అయితే, మహారాష్ట్రలో తలబొప్పి కట్టిన విపక్ష ఇండియా కూటమికి జార్ఖండ్ ఫలితాలు ఊరటనిచ్చాయి. జేఎంఎం సారథ్యంలోని ఇండియా కూటమి హెూరాహెూరీ పోరులో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమిని నిలువరించి అధికారాన్ని నిలబెట్టుకుంది.




మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని మహా యుతి కూటమి అఖండ విజయం సాధించింది. 288 సీట్ల అసెంబ్లీలో నాలుగింట మూడొంతులకుపైగా స్థానాల్లో ఘన విజయం దక్కించుకుంది. కూటమిలోని బీజేపీ 149 స్థానాల్లో బరిలోకి దిగి ఏకంగా 132 స్థానాల్లో గెలిచింది. అంటే.. దాదాపు 90 శాతం విజయాన్ని (స్ట్రైక్ రేట్) సాధించింది. ఇక, కూటమిలోని ఏక్‌నాథ్ శిందే శివసేన పార్టీ 81 స్థానాల్లో పోటీ చేసి 57 సీట్లను దక్కించుకుంటే.. అజిత్ పవార్ ఎన్సీపీ 59 స్థానాల్లో పోటీ చేసి 41 సీట్లలో విజయం సాధించింది! ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ) కూటమి ఘోర పరాభవాన్ని మూటగట్టుకుంది!

మిగతా 2లో



## రైతులకు అవగాహన కల్పించే సదస్సు

- ఈనెల 30న మహబూబ్ నగర్ లో రైతు సదస్సు ఏర్పాటు
- అధునాతన సాగు పద్ధతులపై అవగాహన
- సదస్సులో కొత్త వంగడాలు, ఆయిల్ ఫామ్ కంపెనీల ఆవిష్కరణలు
- వ్యవసాయ శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఈనెల 30న మహబూబ్ నగర్ లో రైతు సదస్సును ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. సదస్సులో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులు అంతా పాల్గొనేలా చూడాలని సూచించారు.

మిగతా 2లో

## హైదరాబాద్ తాగునీటి అవసరాలపై దృష్టి

- కార్యాచరణ రూపొందించాలని ఆదేశం
- అధికారులతో సమీక్షించిన సిఎం రేవంత్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ తాగునీటి అవసరాల కోసం 20 టీఎంసీ ల

మిగతా 2లో

## ఆస్పత్రుల్లో ఔషధ కొరత ఉండొద్దు

### ఎప్పటికప్పుడు సమకూర్చుకోవాలి



- ఔషధాల సప్లై మొత్తం ఆన్‌లైన్ చేయాలి
- వారంలోగా 22 సెంట్రల్ మెడిసిన్ స్టోర్లు
- ఫుడ్‌సేఫ్టీపై తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు
- ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

హైదరాబాద్: ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఔషధాల కొరత ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. సర్కారు ఆస్పత్రుల కోసం కొనుగోలు చేసే మెడిసిన్ ఇండెంట్ నుంచి అవి రోగి కి చేరేవరకు

మిగతా 2లో



## రేవంత్ ప్రచారం పనిచేయలేదు

కాంగ్రెస్ అబద్ధాలను మహారాష్ట్ర ప్రజలు నమ్మలేదు: కిషన్‌రెడ్డి



## వైసీపీ హయాంలో విచ్చలవిడిగా భూ కబ్జాలు

### జగన్ పార్టీలో లెక్కకు మించి భూ రాబందులు

### కబ్జాదారుల దుర్మార్గాలను అడ్డుకోవడానికే కొత్త చట్టం: టీడీపీ

# రైతులకు అవగాహన కల్పించే సదస్సు

ఈ కార్యక్రమాన్ని ఒక సభలా కాకుండా రైతులకు అవగాహన కల్పించే సదస్సులా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సదస్సులో వ్యవసాయంలో వచ్చిన అధునాతన సాగు పద్ధతులకు సంబంధించి స్టాల్స్ ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. వ్యవసాయ యూనివర్సిటీ అభివృద్ధి చేసిన కొత్త వంగడాలు, ఆయిల్ ఫామ్ కంపెనీల కొత్త ఆవిష్కరణలను రైతుల ముందు ఉంచాలని చెప్పారు. ఎలక్ట్రిక్ ట్రాక్టర్లు, ముందులు కొట్టేందుకు డ్రోన్లు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను సైతం ప్రదర్శించాలని అన్నారు. 30న జరిగే ఈ సభకు అప్పటికప్పుడు వెళ్లి వచ్చేలా కాకుండా మూడు రోజుల పాటూ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నెల 28వ తేదీ నుండి స్టాల్స్ ను ఏర్పాటు చేయాలని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 23 లక్షల మంది రైతులకు రుణమాఫీ జరిగిందని అధికారులు సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. ఆధార్ నంబర్ తప్పుగా ఉండటం, బ్యాంక్ ఖాతాల్లో పేర్లు తప్పుగా ఉండటం లాంటి కారణాల వల్ల కొంతమందికి మాత్రం మాఫీ జరగలేదని తెలిపారు. సమావేశంలో వ్యవసాయ మంత్రి తుమ్మల, అధికారులు పాల్గొన్నారు. మరోవైపు ఈరోజునే ఇరిగేషన్ అధికారులతోనూ సీఎం సమావేశం అయ్యారు. జంట నగరాల తాగునీటి అవసరాల కోసం 20 టీఎంసీల గోదావరి నీటిని తరలింపు అంశంపై జూబ్లీహిల్స్



లోని తన నివాసంలో రేవంత్ రెడ్డి నీటి పారుదల శాఖ, జలమండలి అధికారులతో చర్చించారు. తెలంగాణ కోర్ అర్బన్ రీజన్ హైదరాబాద్ ప్రజల తాగునీటి అవసరాల కోసం 20 టీఎంసీల గోదావరి నీటిన తరలించడానికి సంబంధించి సమగ్ర నివేదిక తయారు చేయాలని అధికారులను ఆదేశించారు.

# జార్ఖండ్‌లో మళ్లీ సత్తా చాటిని హేమంత్ సోరెన్

మహారాష్ట్రలోని నాగ్‌పుర్ సౌత్ వెస్ట్‌లో భాజపా అభ్యర్థి, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ ఆధిక్యంలో ఉన్నారు. బారామతిలో ఎన్సీపీ అభ్యర్థి అజిత్ పవార్ ముందంజలో కొనసాగుతున్నారు. వర్లీలో శివసేన (యూబీటీ) అభ్యర్థి ఆదిత్య ఠాక్రే ఆధిక్యంలో ఉన్నారు. కోప్రిలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే ముందంజలో కొనసాగుతున్నారు. ఇప్పటి వరకు వెలువడిన ఫలితాల సరళి ప్రకారం.. మహారాష్ట్రలో మహాయుతి కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సీట్లను దక్కించుకుని భారీ మెజార్టీ దిశగా సాగుతోంది. ప్రస్తుతం ఈ కూటమి 153 స్థానాల్లో గెలిచి, మరో 75 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. అటు ప్రతిపక్ష మహావికాస్ అఘాడీ కూటమి 30 స్థానాల్లో విజయం సాధించి, 24 స్థానాల్లో ముందంజలో ఉంది. మహారాష్ట్రలో మొత్తం 288 శాసనసభ స్థానాలుండగా.. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు 145 ఎమ్మెల్యేలు అవసరం. ఝార్ఖండ్‌లో జేఎంఎం కూటమి 32 స్థానాల్లో విజయం సాధించి మరో 24 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. అటు భాజపా నేతృత్వంలోని కూటమి 16 స్థానాల్లో గెలిచి, 8 స్థానాల్లో ముందంజలో ఉంది. ఈ రాష్ట్రంలో మొత్తం 81 అసెంబ్లీ స్థానాలుండగా.. మ్యాజిక్ ఫిగర్ 41.బర్‌హైత్‌లో ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ ఆధిక్యంలో కొనసాగుతున్నారు. గండేలో ఆయన భార్య కల్పనా సోరెన్ ముందంజలో ఉన్నారు. జార్ఖండ్ ఎన్నికల తుది ఫలితాలు రాత్రికి తర్వాత వెల్లడి కానున్నాయి. అయితే ఎన్నికల కమిషన్ ట్రెండ్స్ ప్రకారం జార్ఖండ్‌లో భారత కూటమి మెజారిటీ సాధిస్తుందని తెలుస్తోంది. ట్రెండ్స్ ప్రకారం జార్ఖండ్‌లో మరోసారి హేమంత్ సోరెన్ ప్రభుత్వం ఏర్పాటు కానుంది. తాజా సమాచారం ప్రకారం జార్ఖండ్‌లో ఇండియా అలయన్స్ 50 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. ఎన్డీయే 29 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. మిగిలిన 2 స్థానాల్లో ఇతరులు ఆధిక్యంలో ఉన్నారు. ఇప్పుడు పరిస్థితి చూస్తే ఈసారి కూడా జార్ఖండ్‌లో మరోసారి హేమంత్ సోరెన్ గెలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. జార్ఖండ్‌లోని 81 అసెంబ్లీ స్థానాలకు ఓట్ల లెక్కింపు జరుగుతోంది. తొలుత పోస్టల్ బ్యాలెట్‌ను లెక్కించి, కొంత సమయం తర్వాత ఈవీఎం యంత్రాల ఓట్ల లెక్కింపు పక్రియ చేపట్టారు. మొదటి పోకడలు ఇప్పుడే ఉద్భవించడం ప్రారంభించాయి. క్రమంగా ఫలితాలపై స్పష్టత వస్తుంది. జార్ఖండ్‌లో 13 నుంచి 27 రౌండ్ల వరకు ఓట్ల లెక్కింపు జరుగుతుంది. ఈసారి ఇద్దరు ముఖ్యమంత్రులు, మాజీ ఉపముఖ్యమంత్రులు ఎన్నికల పోరులో ఉన్నారు. ఒకవైపు భారత కూటమి, మరోవైపు ఎన్డీయే ఉంది. జార్ఖండ్‌లో 24 ఏళ్లుగా కొనసాగుతున్న సంప్రదాయానికి బ్రేక్‌పడింది. హేమంత్ సోరెన్ ట్రెండ్స్‌లో పునరాగమనం చేస్తున్నాడు. నిజానికి 24 ఏళ్ల జార్ఖండ్ చరిత్రలో ఏ పార్టీ కూడా వరుసగా రెండోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఎప్పుడూ జరగలేదు. అయితే ఈసారి మాత్రం ఆ ట్రెండ్ మారే విధంగా అనిపిస్తోంది. కాగా ఎన్డీయే తరఫున బీజేపీ 81 స్థానాలకు గాను 68 స్థానాల్లో, ఏజేఎస్‌యూ 10 స్థానాల్లో తమ అభ్యర్థులను నిలబెట్టాయి. జేడీయూకు రెండు సీట్లు, చిరాగ్ పాశ్వాన్‌కు చెందిన ఎల్‌జేపీ-రామ్‌విలాస్‌కు ఒక సీటు ఇచ్చారు. 2019 ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగా పోటీ చేసి 79 మంది అభ్యర్థులను నిలబెట్టగా, ఏఃూజ 53 మంది అభ్యర్థులను ప్రకటించింది.

## వయనాడ్‌లో భారీ విజయం సాధించిన ప్రియాంక

ఈ స్థానంలో తన సమీప అభ్యర్థిపై 3.94లక్షలకు పైగా ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. దీంతో అన్నా చెల్లెళ్లిద్దరూ లోక్‌సభ సభ్యులయ్యారు. తల్లి సోనియా ఇప్పటికే రాజ్యసభలో ఉన్నారు. ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఈ స్థానంలో తన సోదరుడు రాహుల్ గాంధీ సాధించిన 3.64లక్షల ఓట్ల మెజార్టీని ప్రియాంక దాటేశారు. వయనాడ్‌లో 2019 లోక్‌సభ ఎన్నికల్లో సీపీఐ నేత పీపీ సునీర్‌పై 4.3 లక్షల మెజార్టీతో రాహుల్ గాంధీ విజయం సాధించారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్ నుంచి పోటీ చేసిన రాహుల్ గాంధీ.. సీపీఐ నాయకురాలు అన్నీ రాజాపై 3.64 లక్షల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. రాయ్‌బరేలీలోనూ విజయం సాధించడంతో ఆ తర్వాత ఈ స్థానాన్ని వదులుకున్నారు. దీంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్య మైంది. అనంతరం ప్రియాంక రంగంలోకి దిగారు. ఝార్ఖండ్ తొలి విడత ఎన్నికలతో పాటుగా నవంబర్ 13న ఈ స్థానంలో పోలింగ్ జరిగింది. వయనాడ్ ఉప ఎన్నికల్లో యూడీఎఫ్ అభ్యర్థిగా పోటీ చేసిన ప్రియాంక గాంధీ రికార్డు మెజారిటీతో ప్రభంజనం సృష్టించారు. 2024 ఎన్నికల్లో రాహుల్ గాంధీ పేరిట నమోదైన మెజారిటీ రికార్డును ప్రియాంక బద్ధలు కొట్టారు. శనివారం మధ్యాహ్నం వయనాడ్‌లో ప్రియాంక గాంధీ మెజారిటీ 3 లక్షల 77 వేల 517 ఓట్లు దాటింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ గాంధీకి వయనాడ్‌లో 3,64,422 ఓట్ల మెజారిటీ దక్కింది. ఈ రికార్డును బద్ధలు కొట్టి అన్న మెజారిటీ రికార్డును తిరగరాసిన చెల్లిగా ప్రియాంక గాంధీ నిలిచింది. అన్ని రౌండ్ల కౌంటింగ్ పూర్తయ్యే సమయానికి వయనాడ్‌లో ప్రియాంక గాంధీకి 4 లక్షల మెజారిటీ దక్కొచ్చనే అంచనాలున్నాయి. వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీకి ప్రజలు రికార్డు స్థాయిలో విజయాన్ని అందిస్తారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈమేరకు శనివారం రేవంత్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. వయనాడ్ ప్రజలు ఆమెకు రికార్డు స్థాయి విజయాన్ని అందిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఘన విజయంతో తొలిసారిగా ప్రియాంక గాంధీ పార్లమెంటులో అడుగుపెట్టబోతున్నారని హర్షాన్ని వ్యక్తం చేశారు.

## రేవంత్ ప్రచారం పనిచేయలేదు


**కాంగ్రెస్ అబద్ధాలను మహారాష్ట్ర ప్రజలు నమ్మలేదు: కిషన్‌రెడ్డి**

హైదరాబాద్, నవంబరు 23 : మహారాష్ట్ర ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి ప్రచారం పనిచేయలేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ కోసం రేవంత్, తెలంగాణ ప్రజల నుంచి కోట్ల రూపాయలు వసూలుచేసి మహారాష్ట్ర పంపించినా.. అది కూడా పనిచేయలేదని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అనేక రకాల తప్పుడు ప్రచారం చేసినా అక్కడి ప్రజలు ప్రధాని మోదీ నాయకత్వంలోని డబు ల్ ఇంజన్ సర్కార్‌కే అత్యధిక ఓట్లు, సీట్లతో మరోసారి పట్టం కట్టారని చెప్పారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. 'బీజేపీ వస్తే రిజర్వేషన్లు పోతాయని, మరాఠీలకు అన్యాయం జరుగుతందని లోక్‌సభ ఎన్నికల్లో ప్రచారం చేసి కొంత లబ్ధి పొందారు. కానీ, 5 నెలల్లోనే ప్రజలకు వాస్తవం అర్థమైంది. ఇంత పెద్ద విజయం అందించార'ని చెప్పా రు. రాహుల్ చిలకపలుకులకు, రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకుని చేసుకుని అసత్య ప్రచారాలను మహారాష్ట్ర ప్రజలు నమ్మలేదన్నారు. ప్రజాతీర్పును గౌరవించకుం డా కాంగ్రెస్ నేతలు ఈవీఎంల ట్యాంపరింగ్ జరిగిందంటూ విమర్శించడం సిగ్గుచేటు అని మండిపడ్డారు.

# వైసీపీ హయాంలో విచ్చలవిడిగా భూ కబ్జాలు

(మొదటి పేజీ తరువాయి)

వైసీపీ మాజీ మంత్రి బొత్స కుటుంబం 2,000 ఎకరాల భూమిని కొట్టేసిందన్న ఆరోపణలు వచ్చాయి. అనంతపురం జిల్లాలో మాజీ మంత్రి ఉషా శ్రీ చరణ్ రూ.30 కోట్ల విలువైన 160 ఎకరాల భూములను కొట్టేసి తన భర్త పేరుతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ధర్మవరం మాజీ ఎమ్మెల్యే... 'గుడ్‌మార్నింగ్' అంటూ సోషల్ మీడియాలో ప్రచారం చేసుకొంటూ మరో పక్క భూములు మింగేశారు. ఇటువంటి భూ రాబందులకు వైసీపీలో లెక్కే లేదు. వీరి చేతుల్లో చిక్కుకొన్న భూములను వెనక్కు తీసుకోవడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. సామాన్యుల హక్కులను కాపాడాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇన్ని దుర్మార్గాలు చేసి కూడా జగన్‌రెడ్డి ఇంకా అబద్ధాలు ప్రచారం చేస్తూ ప్రజలను నమ్మించాలని ప్రయత్నం చేస్తున్నారు" అని ఆనంద్ సూర్య విమర్శించారు.అమరావతి, నవంబరు 23 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా తెచ్చిన చట్టం వల్ల భూములు కబ్జా చేసేవారికి కఠిన శిక్షలు పడతాయని తెలుగుదేశం పార్టీ పేర్కొంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో విచ్చలవిడిగా పెరిగిపోయిన భూ కబ్జాదారుల దుర్మార్గాలను అడ్డుకోవడానికే కొత్త చట్టం వచ్చిందని ఆ పార్టీ వ్యాఖ్యానించింది. శనివారం ఇక్కడ ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వేమూరి ఆనంద్ సూర్య విలేకరులతో మాట్లాడారు. "కొత్తగా తెచ్చిన భూ దురాక్రమణ నిరోధక చట్టం ప్రకారం భూములు కబ్జా చేస్తే పది నుంచి 14 సంవత్సరాలు జైలు శిక్షతోపాటు భారీ జరిమానాలు పడతాయి. అధికారులు ఎవరైనా దీనికి సహకరిస్తే వారి ఆస్తులు స్వాధీనం చేసుకోవడంతోపాటు ఏడేళ్ల వరకూ జైలు శిక్ష పడుతుంది. పేదలు, సామాన్యుల భూములకు రక్షణ కల్పించడానికే కూటమి ప్రభుత్వం ఈ చట్టం తెచ్చింది. జగన్‌రెడ్డి హయాంలో రాష్ట్రం నలుమూలలా భూ కబ్జాలు విపరీతంగా పెరిగిపోయాయి. రాత్రికి రాత్రి భూమి రికార్డులు మార్చివేసి భూములు కొట్టేశారు. ఉత్తరాంధ్రలో



# బీజేపీ 'మహా' విజయం



కూటమిలోని మూడు పార్టీలకు వచ్చిన సీట్లను కలిపినా అర్ధ సెంచరీ దాటలేదంటే కాషాయ సునామీని అర్థం చేసుకోవచ్చు! ఇక, ఈసారి ఫలితాల్లో కాంగ్రెసకూ కొంత ఊరట దక్కింది. జార్జండ్ లో ఆ పార్టీ భాగస్వామిగా ఉన్న కూటమి మరోసారి అధికార పీఠాన్ని చేజిక్కించుకోవడమే కాకుండా వయనాడ్ ఉప ఎన్నికల్లో ప్రియాంక గాంధీ ఘన విజయం సాధించారు! ఝార?ండ్‌లో వరుసగా రెండోసారి కాంగ్రెస-జేఎంఎం కూటమి ఘన విజయం సాధించింది. 81 సీట్ల అసెంబ్లీలో ఈ కూటమి గత ఎన్నికల్లో 47 సీట్లను సాధిస్తే.. ఈసారి 56 సీట్లను సాధించడం విశేషం. నిజానికి, సీఎం హేమంత్ సోరెన్‌ను అవినీతి ఆరోపణలపై అరెస్టు చేసినా.. నాన్ లోకల్ వివాదాన్ని తెరపైకి తెచ్చినా.. కుటుంబంలో చీలిక తెచ్చి చంపయీ సోరెన్‌ను ఆకర్షించినా ఇక్కడి ప్రజలు హేమంత్ సోరెన్ వైపునకే మొగ్గు చూపారు. ఇక, ఉప ఎన్నికల్లో ఎప్పట్లాగే అధికార పార్టీలే పైచేయి సాధించినా.. అక్కడక్కడ ప్రతిపక్షాలూ మెరుపులు మెరిపించాయి! ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి భారీ ఊరట ఏదైనా ఉందంటే అది వయనాడ్ ఉప ఎన్నికల్లో ప్రియాంక గాంధీ అద్భుత విజయమే. గత ఎన్నికల్లో రాహుల్ ఇక్కడ 3.64 లక్షల ఓట్ల మెజారిటీతో విజయం సాధిస్తే.. ప్రియాంక అరంగేట్రంతోనే 4.10 లక్షల ఓట్ల ఆధిక్యాన్ని సాధించి లోక్‌సభలో అడుగు పెడుతున్నారు. గాంధీ కుటుంబం నుంచి పార్లమెంటుకు వెళుతున్న మరో వ్యక్తిగా రికార్డు సృష్టించారు. ఇక, అసెంబ్లీ ఉప ఎన్నికల్లో అధికార పార్టీలే పైచేయి సాధించాయి. చివరిగా, మహారాష్ట్రలో మహా యుతిబీ జార?ండ్‌లో ఎంవీఏ విజయం సాధిస్తాయన్న ఎగ్జిట్ పోల్స్‌అంచనాకు మించి విజయం సాధించడం విశేషం!! ఇక, శకునం చెప్పే బల్లి కుడితిలో పడినట్లు.. వివిధ రాష్ట్రాల్లో తన వ్యూహాలతో పార్టీలను గెలిపిస్తున్నానని చెప్పుకొనే ప్రశాంత్ కిశోర్ పార్టీ బిహార్లో కనీసం డిపాజిట్లను కూడా దక్కించుకోలేదు!!

**దేవేంద్రుడు మూడోసారి పీఠం చేపట్టేనా!?**

ఇప్పుడు అందరి మదిలోనూ మెదులుతున్న ప్రశ్న.. మహారాష్ట్ర తదుపరి సీఎం ఎవరనే! అత్యధిక సీట్లు గెలిచిన బీజేపీకే ఈసారి ముఖ్యమంత్రి పీఠం దక్కుతుందనే అంచనాలున్నాయి. అందులోనూ ఆ పార్టీని విజయ తీరాలకు చేర్చిన ఫడణవీస్ మూడోసారి ఆ పదవిని చేపడతారనే ఊహాగానాలు చెలరేగుతున్నాయి. దీనికితోడు, శిందే సహాయం లేక పోయినా అధికారం చేపట్టే స్థితిలో ఇప్పుడు బీజేపీ ఉంది. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం ఫడణవీస్ సీఎం అవుతారని, సీఎం శిందే డిప్యూటీ అవుతారనే అంచనాలు రాజకీయ వర్గాల్లో వెలువడుతున్నాయి. ఇక, ఈ ఎన్నికలతో మరాఠా యోధుడు శరద్ పవార్ శకం ముగిసినట్లే! శివసేనతోపాటు ప్రజా బలాన్ని కూడా శిందే కూడగట్టుకోవడంతో ఉద్ధవ్ ఠాక్రే రాజకీయాలకూ కాలం చెల్లినట్లేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇక, చీలిక పార్టీలే అక్కడ ప్రధాన పార్టీలుగా చక్రం తిప్పనున్నాయి. ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్రలో బీజేపీకి గట్టి ఎదురు దెబ్బ తగిలింది! అక్కడ ఏకంగా 48 లోక్‌సభ సీట్లు ఉంటే బీజేపీకి తొమ్మిదికే పరిమితమైంది. దాంతో, అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఎంవీఏ పైచేయి సాధిస్తుందనే అంచనాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో బీజేపీ-శిందే సర్కారు అప్రమత్తమైంది. అందరూ ఎన్నికల ప్రచారంలో హామీలు ఇస్తారు. కానీ, మహా యుతి సర్కారు మాత్రం ఎన్నికలకు ముందే తాయిలాలు పంచేసింది. లాడ్కి బహిన్ యోజనను ప్రవేశపెట్టి.. రూ.2.5 లక్షల వార్షికాదాయం ఉండే మహిళలకు నెలకు రూ.1500 ఇస్తోంది. మళ్లీ అధికారంలోకి వస్తే దీనిని రూ.2100 చేస్తామని ప్రకటించింది! దాంతో, తాము అధికారంలోకి వస్తే ఈ పథకం కింద రూ.3000 ఇస్తామని కాంగ్రెస్ ప్రకటించినా మహిళలు మహా యుతికే జైకొట్టారు! అలాగే, లడ్కా బౌ అనే మరో పథకం కింద నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వడంతోపాటు శిక్షణ సమయంలో స్టైపెండ్‌నూ ఇస్తోంది. ముంబై నగరం చుట్టూ ఉన్న ఐదు టోల్ గేట్ల ద్వారా ప్రవేశాన్ని ఉచితం చేసేసింది. ఎగుమతులపై నిషేధంతో ఉల్లి రైతుల్లో ఆగ్రహాన్ని చల్లార్చడానికి ఆ నిషేధాన్ని తొలగించింది.

## ఆస్పత్రుల్లో ఔషధ కొరత ఉండొద్దు

పూర్తి సమాచారం ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. సప్లై చైన్ మేనేజ్‌మెంట్‌ను మూడు దశలుగా విభజించి, ప్రతి దశకు ఒక అధికారిని బాధ్యులుగా నియమించాలని తెలిపారు. సెంట్రల్ మెడికల్ స్టోర్లు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఫార్మసీల బలోపేతం, ఫుడ్ సేఫ్టీ అంశాలపై ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులతో శుక్ర వారం మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్తగా ఏర్పాటు చేస్తు న్న 22 సెంట్రల్ మెడిసిన్ స్టోర్ల పనులను వారంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న 'ఈ ఔషధి'పోర్టల్ వినియోగంపై ఫార్మసిస్టులకు వర్క్‌షాపు నిర్వహించాలని సూచించారు. అవసరమై న ఔషధాల కోసం టీజీఎంఎస్ఐడీసీకి సకాలంలో ఇండెంట్ పెట్టాలని ఆదేశించారు. ఆస్పత్రు ల్లోని ఫార్మసీల్లో ఏయే ఔషధాలు అందుబాటు లో ఉన్నాయనేది ప్రజలు తెలుసుకొనేలా అక్కడ డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా ల్లో మందుల సరఫరాకు డిప్యూటీ డీఎంహెచ్‌వోలను ఇన్‌చార్జ్‌లుగా నియమించాలని ఆదేశించారు. ఫుడ్‌సేఫ్టీలో హైదరాబాద్ నగరం దేశంలోనే చిట్టచి వరి స్థానంలో ఉందని జరుగుతున్న ప్రచారంపై మంత్రి ఆగ్రహం వ్యక్తంచేశారు.

## హైదరాబాద్ తాగునీటి అవసరాలపై దృష్టి

గోదావరి జలాల తరలింపు పైన ముఖ్యమంత్రి సమీక్షించారు.. తన నివాసంలో జలమండలి, ఇరిగేషన్ శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. కొండపోచమ్మ, మల్లన్న సాగర్ ప్రాజెక్టుల నుంచి నీటి తరలింపు పైన సమగ్ర నివేదిక తయారు చేయాలని అధికారులను సిఎం ఆదేశించారు. ఏ ప్రాజెక్టు నుంచి నీటి తరలింపునకు ఎంత వ్యయం అవుతుంది, నీటి లభ్యత పైన పూర్తి అధ్యయనం చేయాలని సూచన..చేశారు. వచ్చే నెల 1వ తేదీ వరకు టెండర్లకు వెళ్లేలా కార్యచరణ రూపొందించాలన్న సీఎం అందుకు తగ్గట్టుగా చర్యలు తీసుకోవాలన్నారు. మిషన్ భగీరథ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.




## అబద్దాల ప్రచారంలో పోటీపడుతున్న కెటిఆర్,హరీష్

### ఘాటు విమర్శలు చేసిన ఫిషరీస్ కార్పొరేషన్ ఛైర్మన్ మెట్టుసాయి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు అబద్దాలు చెప్పడంలో పోటీ పడుతున్నారని తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ ఛైర్మన్ మెట్టుసాయి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో తెలంగాణకు అవార్డు వస్తే మాజీ సీఎం కేసీఆర్ వల్లే అవార్డు వచ్చిందని కేటీఆర్ అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. దినం దినం కేటీఆర్ దిమాక్ చిన్నగా అవుతోందని విమర్శలు చేశారు. శనివారం)గాంధీభవన్‌లో మెట్టుసాయి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేటీఆర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రగ్స్, తాగడం వల్లనో కానీ కేటీఆర్ పిచ్చోడిలా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. అబద్దాల యూనివర్సిటీలో పట్టా పొందిన వ్యక్తి కేటీఆర్ అని దెప్పిపొడిచారు. దాచేసిన సత్యం అంటూ అసలు సత్యాన్ని కేటీఆర్ దాచేశారని ఆరోపించారు.కేటీఆర్ జీవితంలో ఒక్కరోజైనా అబద్దాలు చెప్పకుండా ఉంటాడా అని ప్రశ్నించారు. కేసీఆర్ అబద్దాల రికార్డు బ్రేక్ చేసేందుకు కేటీఆర్ కష్టపడుతున్నారని అన్నారు. కేటీఆర్ మెదడుకు చిల్లు పడితే తమ ప్రభుత్వం తరఫున వైద్యం చేయిస్తామని అన్నారు. కేటీఆర్ మాటలకు మత్స్యకారులు నవ్వుతున్నారని విమర్శించారు. తమ హయాంలో చేసిన పనిని కేంద్ర ప్రభుత్వం గుర్తిస్తే అది తమ ఘనత అంటూ కేటీఆర్ చెప్పుకుంటున్నారని విమర్శించారు. ఇందిరా మహిళా శక్తికి అవార్డు వచ్చింది. అది ఎవరిదో కేటీఆర్ చెప్పాలని అన్నారు. రేవంత్ ప్రత్యేక శ్రద్ధతో మహిళాభివృద్ధికి పథకం తీసుకువస్తే ఆ క్రెడిట్ మీరు తీసుకుంటారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో మహిళలకు ఇచ్చిన సబ్సిడీని తాము పెంచామని గుర్తుచేశారు. 32 మొబైల్ ఫిష్ క్యాంటీన్లు ప్రారంభించామని గుర్తుచేశారు. రాష్ట్రానికి ఆదాయాన్ని పెంచేందుకు తీసుకున్న నిర్ణయాలకు తమకు అవార్డు వచ్చిందని తెలిపారు.

## ప్రాంతీయ పార్టీలే బలమైన పునాదులు

### మహారాష్ట్రలో రేవంత్ పప్పులు ఉడకలేదు

### ఎక్స్‌లో పోస్ట్ చేసిన కెటిఆర్




**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** దేశ భవిష్యత్‌కు ప్రాంతీయ పార్టీలే బలమైన పునాదులనే విషయం మహారాష్ట్ర, ఝార్ఖండ్ ఫలితాలతో తేలిపోయిందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పేర్కొన్నారు. బలమైన ప్రతిపక్షంగా కూడా నిలవలేని కాంగ్రెస్ దేశంలో ప్రాంతీయ పార్టీలను నాశనం చేస్తోందని ఆక్షేపించారు. ఈ మేరకు భారాస సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.'కాంగ్రెస్ చేతగానీ, అసమర్థత కారణంగానే భాజపా మనుగడ కొనసాగుతోంది. ప్రాంతీయ పార్టీల కృషిని విస్మరిస్తూ జాతీయ పార్టీలైన కాంగ్రెస్, భాజపాలు సిగ్గు లేకుండా విమర్శలు చేస్తున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ప్రచారం ఘోర ఓటమి నుంచి కాంగ్రెస్‌ను కాపాడలేకపోయింది. ఆయన అసత్య ప్రచారాన్ని మరాఠా ప్రజలు నమ్మలేదు. ఇకనైనా తెలంగాణలో గెలిపించిన ప్రజల కోసం, వాళ్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చటం కోసం రేవంత్ పనిచేయాలి. ఏడాది క్రితం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలుపై దృష్టి పెట్టాలి. ప్రాంతీయ పార్టీలు లేకుండా చేయాలనే కుట్రలో కాంగ్రెస్ ఎక్కువ కాదు.. భాజపా తక్కువ కాదు'అని కేటీఆర్ పేర్కొన్నారు.

## మోడీ నాయకత్వానికి అండగా మహారాష్ట్ర

### ఎన్నికల ఫలితాలపై కిషన్ రెడ్డి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఏ ఎన్నిక జరిగినా బీజేపీదే విజయమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. మోదీ నాయకత్వానికి అండగా నిలిచినందుకు మహారాష్ట్ర ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. మహావికాస్ అఘాడీ కూటమి విద్వేషాలు ప్రచారం చేశారని విమర్శించారు. ఎంవీఏ కూటమిని ప్రజలు నమ్మలేదన్నారు కిషన్ రెడ్డి. మహరాష్ట్ర ప్రజలు వారసత్వం చూడలేదన్నారు మహారాష్ట్రలో ఎన్డీయే కూటమికి ఓట్లు, సీట్లు భారీగా పెరిగాయన్నారు కిషన్ రెడ్డి. శరద్ పవార్ శకం ముగిసిందన్నారు. కాంగ్రెస్ కులం,మతం పేరుతో ప్రచారం చేసిందని.. మహారాష్ట్ర, జార్కండ్ లో కలిపి కాంగ్రెస్ కు 30 సీట్లు కూడా రాలేదని ఎద్దేవా చేశారు కిషన్ రెడ్డి. కాంగ్రెస్ పై ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతోందన్నారు.ంఒఃూక్ష ఖీఇంఆ । మహారాష్ట్రలో సీఎం ఈవీఎం కుట్ర అంటూ కాంగ్రెస్ కూటమి నేతలు తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు కిషన్ రెడ్డి. సంజయ్ రౌత్ వ్యాఖ్యలు సిగ్గుచేటన్నారు. ఓడిపోయినప్పుడు ఈవీఎంలపై ఆరోపణలు చేయడం కాంగ్రెస్ కు అలవాటుగా మారిందని విమర్శించారు. కర్ణాటక, జార్ఖండ్, తెలంగాణలో గెలిచినప్పుడు ఈవీఎంలపై ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు కిషన్ రెడ్డి. కాంగ్రెస్ మూడు రాష్ట్రాలకే పరిమితమైందన్నారు.

## మహారాష్ట్రలో కాంగ్రెస్‌ను తిప్పికొట్టారు

### తెలంగాణలోనూ వ్యతిరేకత వస్తోంది: బండి



**కరీంనగర్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో ప్రజా తిరుగుబాటు రాబోతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజలు కాంగ్రెస్ పాలన పట్ల విసుగు చెందారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఎల్యాలపై బీజేపీ యుద్ధం ప్రకటించబోతోందన్నారు. మహారాష్ట్రలో ఎన్ని అబద్దాలు ప్రచారం చేసినా కాంగ్రెస్ కూటమిని నమ్మలేదన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల నేపథ్యంలో కరీంనగల్‌లో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ కూటమి ముక్కలు కావడం ఖాయమన్నారు. తెలంగాణలోనూ కాంగ్రెస్ పార్టీలో లుకలుకలు మొదలుకాబోతున్నాయని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆ పార్టీ ఎమ్మెల్యేలే కూలుస్తారని స్పష్టం చేశారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా మహారాష్ట్రలో పట్టిన గతే పడుతుంది. ఎందుకంటే ఒక్క హామీలను అమలు చేయలేదు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను ఎప్పుడు అమలు చేస్తారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.

## కారులో నగదు చోరీ కేసు ఛేదన

### నిందితుడిని పట్టుకుని నగదు స్వాధీనం

**జోగులాంబగద్వాల్, (క్రైమ్ మిర్రర్):** గద్వాల జిల్లా కేంద్రంలో కొద్ది రోజులు క్రితం పార్క్ చేసిన కారులోంచి నగదు ఎత్తుకెళ్లిన కేసును పోలీసులు ఛేదించారు. నిందితులను అరెస్ట్ చేసిన నగదు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గద్వాల్‌లోని కలెక్టరేట్ ఎదురుగా ఉన్న భాగ్యలక్ష్మి హోటల్ ముందు పార్క్ చేసిన కారులోంచి 3,60,000 రూపాయాల నగదును గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారు. దీంతో బాధితుడు గద్వాల్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ మేరకు శనివారం ఎర్రవల్లి చౌరస్తాలో గద్వాల్ టౌన్ పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు. 3,10,000 రూపాయాల నగదు స్వాధీనం చేసుకుని నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. అలాగే జిల్లాలో గత కొన్ని రోజులుగా నిరుద్యోగులకు రైల్వే డిపార్ట్‌మెంట్ లో ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగుల నుంచి 6,00,000 డబ్బులు వసూలు చేసిన అంకితను పోలీసులు అరెస్ట్ చేశారు. రెండు కేసుల్లో ప్రతిభ కనబరిచిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ టీ శ్రీనివాస్ రావు అభినందించి వారికి రివార్డులు అందజేశారు.

## రైతలు పక్షాన పోరాటానికి జైలు

### పట్నం మహేందర్ రెడ్డికి కెటిఆర్ పరామర్శ

### రేవంత్ తప్పులను ప్రజలు లెక్కిస్తున్నారని వ్యాఖ్య



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** బలహీనవర్గాల రైతుల తరపున పోరాటం చేసిన పాపానికి మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి జైల్లో గడపాల్సి వస్తోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. చర్లపల్లి జైలులో ఉన్న నరేందర్‌రెడ్డితో ములాఖత్ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. '30 మంది అమాయక రైతులను జైల్లో పెట్టారు.. వాళ్ల కోసం పోరాటం చేయండి. ఫార్మా విలేజ్‌ను ప్రజలపై రుద్దుతున్నారని.. అక్కడి పేదల పక్షాన పోరాడాలని ములాఖత్ సందర్భంగా పట్నం నరేందర్‌రెడ్డి చెప్పారు. భూములు ఇవ్వం అన్నందుకు.. కాంగ్రెస్ కార్యకర్తలు ఇష్టం వచ్చినట్టు అరాచకాలు చేస్తున్నారు. కొడంగల్‌లో సర్పంచ్‌గా పనిచేసిన వ్యక్తి.. కాంగ్రెస్ పాలనలో అవమానం భరించలేక ఆత్మహత్య చేసుకున్నారు. ఆయన ఇంటికి అడ్డంగా గోడ కట్టి దారి లేకుండా చేస్తే అవమానం భరించలేక క్షోభతో బలవన్మరణానికి పాల్పడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి చక్రవర్తి, నియంత కాదు. సొంత నియోజకవర్గమైతే అదేమైనా మీ సామ్రాజ్యమా ?నాడు శిశుపాలుని పాపాలు లెక్క పెట్టినట్టు.. నేడు రేవంత్ పాపాలను ప్రజలు లెక్క పెడుతున్నారు. భూ కుంభకోణాలు, ఫార్మా విలేజ్ పేరిట దౌర్జన్యాలు చేస్తున్నారు. తమ భూములను ప్రభుత్వం దౌర్జన్యంగా గుంజుకుంటే ఇవ్వబోమన్న ఒకే ఒక్క మాటకి.. 30 మందికి పైగా రైతులు జైళ్లలో మగ్గుతున్నారు. వారి కుటుంబాలకు మేం ఒక్కటే చెబుతున్నాం.. మీరు భయపడాల్సిన అవసరం లేదు.. మీ వెనక కేసీఆర్ ఉన్నారు. తప్పకుండా న్యాయం, ధర్మం గెలుస్తుంది. రేవంత్ రెడ్డికి రాజకీయ భవిష్యత్తు లేకుండా గుణపాఠం చెప్పాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## ఆస్పత్రుల్లో ఫైర్ సేఫ్టీ తప్పనిసరి

### యూపి ఘటనతో అప్రమత్తం అయిన ప్రభుత్వం

### అధికారులకు స్పష్టమైన ఆదేశాలించిన దామోదర



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులు ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. ప్రభుత్వ దవాఖానాలు, ప్రైవేటు ఆస్పత్రుల్లో ÷ర్ సేఫ్టీపై వెంటనే తనిఖీలు నిర్వహించి నివేదిక తయారు చేయాలని ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఆస్పత్రుల్లో అగ్నిప్రమాదాల నివారణపై ఆరోగ్యశాఖ అధికారులతో మంత్రి రాజనర్సింహ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఇటీవల ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం ఝాన్సీలోని మహారాణి లక్ష్మీబాయి మెడికల్ కాలేజీ అగ్నిప్రమాదంపై రాజనర్సింహ తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. ఆ ప్రమాదంలో 10మంది చిన్నారులు మృతిచెందడంపై మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజనర్సింహ అధికారులను అప్రమత్తం చేశారు. ఇలాంటి ఘటనలు తెలంగాణలో చోటు చేసుకోకుండా చూడాలని, అందుకు ముందుగానే అన్ని ఆస్పత్రుల్లో ÷ర్ సేఫ్టీపై తనిఖీలు చేయాలని అధికారులను ఆదేశించారు. తనిఖీల కోసం వెంటనే పది బృందాలను ఏర్పాటు చేయాలని సూచనలు జారీ చేశారు. తొలుత గాంధీ, ఉస్మానియా, నీలోఫర్, ఎంజీఎం వంటి పెద్దపెద్ద ఆస్పత్రుల్లో తనిఖీలు చేసి నివేదికలు తనకు అందించాలని మంత్రి రాజనర్సింహ తెలిపారు.ప్రతీ ఆస్పత్రిలో ఫైర్ అలార్మ్, స్మోక్ట్ డిటెక్టర్స్ ఉన్నాయా లేవా అనేది పరిశీలించాలని అధికారులకు మంత్రి చెప్పారు. ప్రమాదవశాత్తూ అగ్నిప్రమాదాలు సంభవించి మంటలు ఏర్పడితే ఆర్పే యంత్రాలు సరిపడా ఉన్నాయో, లేవో? చూడాలని.. వాటి తుది గడువు తేదీలను సైతం చెక్ చేయాలని ఆయన ఆదేశించారు. అలాగే మంటలు ఆర్పే యంత్రాల వినియోగంపై ఆస్పత్రి సిబ్బంది, సెక్యూరిటీకి శిక్షణ ఇవ్వాలని చెప్పారు. ఆరోగ్య కేంద్రాల్లో పవర్ సప్లై సిస్టమ్‌ను సైతం పరిశీలించాలని సూచించారు. ఆస్పత్రి భవనంలో పాత ఎలక్ట్రిక్ వైర్లు ఉంటే వాటి స్థానంలో నాణ్యమైన కొత్త కేబుల్స్ ఏర్పాటు చేయాలని మంత్రి సుస్పష్ట ఆదేశాలు జారీ చేశారు. రోవైప్న ÷ర్ సేఫ్టీ, షార్ట్ సర్క్యూట్‌కు సంబంధించి చేయాల్సిన, చేయకూడని పనుల గురించి సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని మంత్రి చెప్పారు. సమీపంలోని అగ్నిమాపక శాఖ సిబ్బందితో ఆస్పత్రి అధికారులు సంబంధాలు కలగి ఉండాలని తెలిపారు. ఆస్పత్రి భవనాల్లో తరచుగ్గా ÷ర్ సేఫ్టీ మాక్‌డ్రిల్స్ నిర్వహించాలని అధికారులకు రాజనర్సింహ చెప్పారు. అగ్నిప్రమాదాలు సంభవిస్తే సురక్షితంగా బయటకు వచ్చేందుకు భవనం ఎ÷-లాన్‌కు సంబంధించిన సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులకు మంత్రి రాజనర్సింహ ఆదేశాలు జారీ చేశారు.

## అమృత్ టెండర్లపై తప్పడు ఆరోపణలు

### కెటిఆర్‌పై క్రిమనల్ పిటిషన్ వేసిన సృజన్ రెడ్డి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై హైదరాబాద్ నాంపల్లి స్పెషల్ కోర్టులో క్రిమినల్ పిటిషన్ దాఖలైంది. కేటీఆర్‌పై వ్యాపారవేత్త సూదిని సృజన్ రెడ్డి క్రిమినల్ పిటిషన్గ ÷ల్ చేశారు. అమృత్ టెండర్లపై నిరాధారమైన ఆరోపణలు చేస్తుండడంతో తాను కోర్టుకెక్కినట్లు సృజన్ రెడ్డి తెలిపారు. అమృత్ టెండర్ల విషయంలో ప్రజలను తప్పుదారి పట్టించేలా ఎమ్మెల్యే కేటీఆర్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారంటూ సృజన్ రెడ్డి పిటిషన్ వేశారు. 2011లో శోధ కన్‌స్ట్రక్షన్స్ ప్రారంభమయ్యిందని, ఆ కంపెనీకి ఎండీగా కందాల దీప్తిరెడ్డి వ్యవరిస్తున్నారని ఆయన తెలిపారు. ఆ సంస్థలో తనకు ఎటువంటి షేర్లు లేవని చెప్పారు. కనీసం తాను కంపెనీ డైరెక్టర్ కూడా కాదని స్పష్టం చేశారు. అయితే శోధ కన్‌స్ట్రక్షన్స్‌తో తనను లింక్ చేస్తూ కేటీఆర్ అందర్నీ తప్పుదారి పట్టిస్తున్నారంటూ సృజన్ రెడ్డి ఫిర్యాదులో పేర్కొన్నారు.

## పత్తి కొనుగోళ్లపై అనవసర రాద్ధాంతం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** పత్తి కొనుగోళ్లలో ఎలాంటి సమస్య లేదని, బీఆర్ఎస్ కావాలనే రాద్ధాంతం చేస్తోందని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్ రెడ్డి అన్నారు. ఖమ్మంలో హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై లేని పోని ఆరోపణలు చేశాడని ÷ర?అయ్యారు. గాంధీ భవన్ లో జరిగిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ 'అధికారం దక్కించుకోవాలనే అసహనంతో హరీశ్ ఏదేదో మాట్లాడుతున్నారని అన్నారు. పత్తిని ఉదయం 8 గంటలకు ఎందుకు కొనుగోలు చేయలేదని అంటుండు...8 గంటలకు ఎక్కడైనా కొనుగోలు చేస్తరా? ఇప్పటికే 3,66,140 లక్షల మెట్రిక్ టన్నుల పత్తిని ప్రభుత్వం కొనుగోలు చేసింది. వారం నుంచి రైతుల ఖాతాల్లో బోనస్ పడుతుంది. ఏనుముల రేవంత్ అంటే ఎగ్గొట్టే రేవంత్ అంటుండు.కానీ ఏనుముల అంటే ఎస్యూరెన్సు రేవంత్ రెడ్డి. భట్టి అంటేనే బ్రాండ్ అని హరీశ్ రావు గుర్తు పెట్టుకోవాలి' అని సూచించారు అన్వేష్ రెడ్డి.



## తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మలేదు

### మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలపై హరీశ్ రావు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలపై ఎక్స్ వేదికగా హరీశ్ రావు తొలిసారి స్పందించారు. తెలంగాణ ప్రజలు ముంబయి, షోలాపూర్, పూణే, నాందేడ్ వంటి ప్రాంతాల్లో అత్యధికంగా నివసిస్తున్నారని, కాంగ్రెస్ మోసాలు విరివిగా మహారాష్ట్రలో ప్రచారం అయ్యాయని హరీశ్ రావు అన్నారు. ఆయా ప్రాంతాల్లో నివసిస్తున్న తెలంగాణ వాసులు కాంగ్రెస్ అబద్ధపు హామీలపై అక్కడ ప్రచారం చేశారని చెప్పారు. అందుకే కాంగ్రెస్ పార్టీ ఘోర ఓటమిని చవిచూసిందని హరీశ్ రావు చెప్పుకొచ్చారు.ఐదు గ్యారంటీల పేరిట కాంగ్రెస్ చేసిన గారడీని ఆ రాష్ట్ర ప్రజలు నమ్మలేదని ఆయన ఎద్దేవా చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ మోసాలను మహారాష్ట్ర ప్రజలు గుర్తించారని ఈ ఎన్నికల ద్వారా తేలిందని మాజీ మంత్రి అన్నారు. తెలంగాణలో మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ.2,500 ఇస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని హరీశ్ రావు అన్నారు. ఇక్కడ పథకాలు అమలు చేయకుండా మహారాష్ట్రలో రూ.3వేలు ఇస్తామనడాన్ని ఆ రాష్ట్ర ప్రజలు గమనించారని ఆయన చెప్పుకొచ్చారు. రైతు భరోసా ఎగ్గొట్టారని, ఆసరా ఫించన్లను సైతం పక్కన పెట్టేశారని ఆయన చెప్పారు. రైతు రుణమాఫీ ఏడాది గడుస్తున్నా పూర్తి చేయకపోవడం వంటి అంశాలను మహా ప్రజలు గమనించారని ఆయన తెలిపారు. ఈ అంశాలన్నీ మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్‌పై తీవ్ర ప్రభావం చూపెట్టాయని హరీశ్ రావు అన్నారు. అలాగే జార్ఖండ్ ఎన్నికలపైనా మాజీ మంత్రి హరీశ్ రావు స్పందించారు. జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌పై బీజేపీ పార్టీ అక్రమ కేసులు పెట్టిందని, ఆయన్ని అరెస్టు చేసిందని హరీశ్ రావు మండిపడ్డారు. అలాగే హేమంత్ సోరెన్ పార్టీని సైతం చీల్చేందుకు కుట్రలు చేసిందని ధ్వజమెత్తారు. దీన్ని గమనించిన జార్ఖండ్ ప్రజలు ఎన్నికల్లో బీజేపీని ఓడించారని ఆయన చెప్పారు. బీజేపీ కక్షసాధింపు విధానాలని ప్రజలు హర్షించడం లేదని తేలిపోయిందని అన్నారు. విజయం సాధించిన హేమంత్ సోరెన్‌కు ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు హరీశ్ రావు చెప్పారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption


# ఎడిటోరియల్

4

ఆదివారం

24-11-2024

## ఎడిటోరియల్



**ఉక్రెయిన్ యుద్ధంలో రష్యా రెడ్ లైన్‌ని అమెరికా దాటింది. రష్యా భూభాగంలోకి దీర్ఘ శ్రేణి క్షిపణి ప్రయోగించేలా ఉక్రెయిన్‌కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చి.. పంచాయితీని పరాకాష్టకు చేర్చింది. ఉక్రెయిన్ ఇప్పటికే ఈ తరహా క్షిపణులను రష్యా భూభాగంలోకి ప్రయోగిస్తోంది. దీనికి రష్యా స్పందన ఎలా ఉండబోతోందనేదే ఇప్పుడు ప్రశ్న. తాజా పరణామాలతో సంక్షోభం మరింత ముదిరి యావత్ ప్రపంచాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.**

# మూడవ ప్రపంచ యుద్ధం మొదలైందా!

అమెరికా.. దాని పశ్చిమ మిత్రులు తాను గీసిన గీత దాటితే అణ్వస్త్ర ప్రయోగానికి కూడా వెనకాడనని రష్యా అధినేత పుతిన్ హెచ్చరిస్తూ వస్తున్నారు. అయితే, పశ్చిమ దేశాలు ఈ హెచ్చరికలను పెడచెవిన పెడుతూ వచ్చాయి. శాంతి స్థాపనకు చిత్తశుద్ధితో ప్రయత్నించక పోగా ...ఉక్రెయిన్ కు విచ్చలవిడిగా మిలటరీ సాయం అందిస్తూ ఉక్రెయిన్ ప్రజలను మరింతగా నిప్పుల కొలిమిలోకి తోస్తున్నాయి. బైడెన్ సర్కారు తాజా నిర్ణయానికి స్పందనగా పుతిన్ అణ్వస్త్ర ప్రయోగానికి మార్గం సుగమం చేసేలా ఓ దస్త్రంపై సంతకం చేశారు. అణ్వాయుధాలు కలిగిన దేశం సాయంతో ఏ దేశమైనా తమపై దాడి చేస్తే.. దాన్ని సంయుక్త దాడిగానే పరిగణిస్తామని అందులో పేర్కొన్నారు. అదే సమయంలో కీవ్ దళాలు రష్యా ప్రధాన భూభాగంపై క్షిపణులతో దాడులు చేశాయి. దీనికి ప్రతీకారంగా మాస్కో దాడి చేయవచ్చనే భయంతో కీవ్‌లోని అమెరికా దౌత్య కార్యాలయాన్ని ఖాళీ చేసింది. ఈనేపథ్యంలోనే రష్యా గురువారం ఉక్రెయిన్‌పై సరికొత్త క్షిపణితో దాడి చేసింది. ఈ కొత్త బాలిస్టిక్ క్షిపణిని ఒరేష్నిక్ అని పిలుస్తున్నారు. ఇది హైపర్‌సోనిక్ మీడియం-రేంజ్ బాలిస్టిక్ మిసైల్. ధ్వని వేగం కంటే 10 రెట్లు ఎక్కువ వేగంతో ఇది ప్రయాణిస్తుంది..దీనిని అడ్డుకోవటం దాదాపు అసాధ్యం. దీని రేంజ్ 5,000 కి.మీ. ఇది యూరప్ తో పాటు అమెరికా పశ్చిమ తీరాన్ని తాకగలదు. యునైటెడ్ స్టేట్స్, బ్రిటన్ తమ క్షిపణులతో రష్యా ప్రధాన భూభాగంపై దాడి చేయడానికి ఉక్రెయిన్‌ను అనుమతించటం ద్వారా ఈ యుద్ధం ప్రపంచ సంక్షోభానికి దారితీస్తోందన్నారు పుతిన్. తాజా ఉద్రిక్తతల నేపథ్యంలో రష్యా పొరుగునున్న యూరప్ దేశాలు అప్రమత్తమయ్యాయి. చిన్న పిల్లల ఆహార పదార్థాలు, ఔషధాలు, తాగునీటిని నిల్వ చేసుకోవాలని కొన్ని నాటో దేశాలు తమ ప్రజలకు సూచించాయి. అయితే, అమెరికా కొత్త అధ్యక్షుడు కొలువుదీరటానికి కేవలం కొన్ని వారాల ముందు బైడెన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అనుమానాలకు తావిస్తోంది. ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తరువాత ఉక్రెయిన్ పట్ల అమెరికా ప్రాధాన్యత తగ్గుతుంది. ఈలోగా, యుద్ధ తీవ్రతను మరింత పెంచి రష్యాపై ఒత్తిడి తేవాలనేది బైడెన్ ప్రభుత్వం ప్లాన్ లా అనిపిస్తోంది. అయితే ప్రస్తుత పరిణామాలు యుద్ధాన్ని ఎటువైపు తీసుకువెళతాయో ఎవరూ చెప్పలేరు. కొందరైతే, ఇప్పటికే మూడవ ప్రపంచ యుద్ధం ప్రారంభమైందని అంటున్నారు. ప్రపంచం వాస్తవానికి మూడవ ప్రపంచ యుద్ధంలోకి అడుగుపెట్టిందని ఉక్రెయిన్ మిలటరీ మాజీ చీఫ్, బ్రిటన్ రాయబారి వలేరీ జులుజ్నీ ప్రకటించారు. రష్యా ఉత్తర కొరియా దళాలను, ఇరాన్ ఆయుధాల వినియోగాన్ని జులుజ్ని ప్రత్యేకంగా ప్రస్తావించారాయన. ఉక్రెయిన్ యుద్ధం దాని ప్రాంతీయ సరిహద్దులను దాటిందని చెప్పారు. ఇక తన భద్రతకు నాటో నుంచి ముప్పు ఏర్పడినపుడు రష్యా అణ్వాయుధాను ఆశ్రయించటం అనివార్యం అవుతుంది. అమెరికా, పశ్చిమ దేశాలు పుతిన్ ను ఆ దిశగా నడిపిస్తున్నాయి. ఇప్పటికే రష్యా అణుదాడులకు సంసిద్ధమవుతోంది. అయితే ఇప్పటికిప్పుడు పుతిన్ అణు మీట నొక్కుతాడని అనుకోలేము. రాబోవు రోజులలో ఉక్రెయిన్ దాడుల తీవ్రత, జరిగే నష్టంపై రష్యా స్పందన ఆధారపడి ఉంటుంది. ఏదేమైనా... ఈ యుద్ధంలో ఉక్రెయిన్‌కు తీవ్ర నష్టం మాత్రం

తప్పదు. అమెరికాతో శతృత్వం ప్రమాదకరం... కానీ అమెరికాతో స్నేహం ప్రాణాంతకం.. అని అమెరికా మాజీ విదేశాంగ మంత్రి హెన్రీ కిస్సింజర్ అన్న మాటలు ఈ సందర్భంగా గుర్తుకువస్తున్నాయి!!

# భారత ఆర్థిక, రాజకీయాలపై గౌతమ్ అదానీ వ్యవహారం ప్రభావం

**అమెరికాలో ఇంధనం, మౌలిక సదుపాయాలకు సంబంధించిన ప్రాజెక్టుల్లో రూ. 84,492 కోట్ల (10 బిలియన్ డాలర్లు) పెట్టుబడులు పెట్టాలనుకుంటున్నట్లు అమెరికా కొత్త అధ్యక్షుడిగా డోనల్డ్ ట్రంప్ ఎన్నికైన తర్వాత భారత పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ ప్రకటించారు. ఇప్పుడు అదానీపై అమెరికాలో కేసు నమోదు కావడం అటు రాజకీయ రంగంతోపాటు ఇటు వ్యాపార రంగంలోనూ తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తోంది.**



భారత్‌లో సోలార్ పవర్ ప్రాజెక్టులు దక్కించుకోవడానికి అదానీ గ్రూప్.. వివిధ రాష్ట్రాల్లోని ఉన్నతాధికారులకు 265 మిలియన్ డాలర్లు (రూ. 2,238 కోట్లు) లంచంగా ఇవ్వజూపినట్టు న్యూయార్క్‌లోని ఫెడరల్ కోర్టులో అభియోగాలు నమోదయ్యాయి. ఇదే విషయమై ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చినట్టు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ వ్యవహారానికి సంబంధించి గౌతమ్ అదానీ, ఆయన మేనల్లుడు, అదానీ గ్రీన్ ఎనర్జీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ సాగర్ అదానీతో పాటు మరో ఆరుగురిపై కేసులు నమోదవ్వడమే గాకుండా యూఎస్ కోర్టు అరెస్టు వారెంట్ కూడా జారీ చేసింది. ఈ వ్యవహారంపై తాజాగా అమెరికా స్పందించింది. ఈ సంక్షోభాన్ని ఇరు దేశాలు అధిగమించగలవని తాము విశ్వసిస్తున్నట్లు అధ్యక్ష భవనం శ్వేతసౌధం ఓ ప్రకటనలో తెలిపింది. భారత్-అమెరికా సంబంధాలు దృఢంగా ఉన్నాయని, ఈ సంక్షోభాన్ని ఇరు దేశాలు కలిసి అధిగమిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

అసలేం జరిగిందంటే...ప్రపంచ దేశాలు పునరుత్పాదక శక్తి రంగంవైపు అడుగులు వేస్తున్న క్రమంలో సౌర విద్యుత్తు రంగంలో పెద్దయెత్తున పెట్టుబడులు పెట్టాలని అదానీ గ్రూప్ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా భారత్‌లో భారీ సోలార్ ఎనర్జీ ప్రాజెక్టులు చేపట్టడానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ క్రమంలో ఎలాంటి పోటీ లేకుండా కాంట్రాక్ట్ టెండర్లను దక్కించుకొనేందుకు ఏపీ, ఒడిశా, తమిళనాడు, జమ్ముకశ్మీర్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లోని ఉన్నతాధికారులకు అదానీ గ్రూప్ ప్రతినిధులు రూ. 2,238 కోట్ల మేర లంచాలు ఆఫర్ చేసినట్టు అమెరికా ఎఫ్‌బీఐ తన ఆరోపణల్లో వెల్లడించింది. తద్వారా వచ్చే 20 ఏండ్లలో కనిష్ఠంగా 2 బిలియన్ డాలర్లు లబ్ది పొందేందుకు అదానీ గ్రూప్ ప్రణాళిక సిద్ధం చేసినట్టు ఆరోపించింది. ఈ లంచం సొమ్మును సేకరించడానికి బ్యాంకులు, పెట్టుబడిదారులకు తప్పుడు సమాచారం ఇచ్చి మోసపుచ్చే ప్రయత్నాలు చేసినట్టు తెలిపింది. అమెరికా ఫెడరల్ కోర్టులో అదానీకి సంబంధించి ముఖ్యంగా రెండు అభియోగాలు నమోదైనట్టు అంతర్జాతీయ పత్రిక రాయిటర్స్ వెల్లడించింది. అందులో ఒకటి.. తప్పుడు సమాచారం చూపించి 2 బిలియన్ డాలర్ల మేర రుణాలకు అర్జీ పెట్టడం కాగా రెండోది.. అంతర్జాతీయ ఫైనాన్షియల్ సంస్థలు ఇచ్చిన భరోసాను చూపించి అమెరికాతో పాటు ఇతర దేశాల్లోని మదుపర్లకు 1 బిలియన్ డాలర్ల విలువైన బాండ్లను ఆఫర్ చేయడం. ఈ రెండు అభియోగాలపై న్యూయార్క్‌లోని యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ కోర్టు అదానీ సహా ఏడుగురికి నోటీసులు జారీ చేసింది. మరోవైపు, ఫెడరల్ సెక్యూరిటీ చట్టాలను ఉల్లంఘించిన కారణంగా గౌతమ్ అదానీ, సాగర్ అదానీతో పాటు ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న అజురా పవర్ అనే కంపెనీకి కూడా ఇదే కేసులో తాము నోటీసులు పంపించినట్టు యూఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ కమిషన్ (ఎస్ఈసీ) ఒక ప్రకటనలో వెల్లడించింది. కాగా, ఈ కేసులో నిందితులు ఎఫ్‌బీఐ, ఎస్ఈసీ దర్యాప్తును అడ్డుకోవడానికి కుట్ర పన్నినట్టు కోర్టు ఈ సందర్భంగా పేర్కొనడం గమనార్హం. అదానీపై అమెరికాలో కేసు నమోదుకావటం ఇప్పటికే భారత ఆర్థిక వ్యవస్థపై, అదానీ గ్రూపుపై ప్రభావం చూపుతున్నాయి. తాజా ఆరోపణలకు కేంద్రంగా ఉన్న అదానీ గ్రీన్ ఎనర్జీ కంపెనీ కూడా 60 కోట్ల డాలర్ల (సుమారు రూ. 5 వేల కోట్లు) బాండ్ల జారీ విషయంలో ముందుకు వెళ్లలేమని ప్రకటించింది. అదానీతో భారత దేశ ఆర్థిక వ్యవస్థ లోతుగా ముడిపడి ఉంది. ఆయన దేశంలో 13 ఓడరేవులు (30 శాతం మార్కెట్ వాటా), ఏడు విమానాశ్రయాల(ప్రయాణికుల రద్దీలో 23 శాతం)తో పాటు సిమెంట్ వ్యాపారం (20 శాతం మార్కెట్ వాటా) నిర్వహిస్తున్నారు. దేశంలో రెండో అతిపెద్ద సిమెంట్ వ్యాపారం అదానీదే. ఆరు బొగ్గు ఆధారిత పవర్ ఎ÷-లాంట్‌లు కూడా ఆయన సొంతం. దేశంలోని విద్యుత్ రంగంలో ఆయనే అతిపెద్ద ప్రైవేట్ ప్లేయర్. గ్రీన్ హైడ్రోజన్ రంగంలో 50 బిలియన్ల డాలర్ల(సుమారు రూ. 4 లక్షల కోట్లు) పెట్టుబడి పెడతానని చెప్పడంతో పాటు 8,000 కిమీ పొడవైన సహజ వాయువు పైప్‌లైన్‌ను నిర్వహిస్తున్నారు. దేశంలోని అత్యంత పొడవైన ఎక్స్‌ప్రెస్‌వేని నిర్మిస్తున్నారు. అలాగే అతిపెద్ద మురికివాడను అందంగా తీర్చిదిద్దే పనిలో ఉన్నారు. ఆయన వద్ద 45,000 మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా కూడా పలు దేశాల్లో ఆయన వ్యాపారాలు ఉన్నాయి. ఇండోనేసియా, ఆస్ట్రేలియాల్లో బొగ్గు గనులతో పాటు కెన్యా, మొరాకోలో ఇంధన ప్రాజెక్టులు నిర్వహిస్తున్నారు. టాంజేనియా, కెన్యాలోనూ మౌలిక వసతుల ప్రాజెక్టులపై దృష్టి సారించారు. గౌతమ్ అదానీ కంపెనీ దశాబ్దాలుగా స్టాక్ మ్యానిపులేషన్, అకౌంటింగ్‌లో మోసాలకు పాల్పడిందంటూ అమెరికా షార్ట్ సెల్లర్ కంపెనీ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ 2023 జనవరిలో ఒక నివేదికను విడుదల చేసింది. దురుద్దేశపూర్వకంగా, తప్పుడు సమాచారంతో ఈ నివేదికను రూపొందించారని అదానీ గ్రూపు తోసిపుచ్చింది. ఆ తర్వాత దాదాపు రెండేళ్లుగా తన ఇమేజ్‌ను పునర్నిర్మించుకునేందుకు అదానీ ప్రయత్నిస్తున్న తరుణంలో తాజాగా లంచానికి సంబంధించిన ఆరోపణలు మరోసారి ఆయనను చుట్టుముట్టాయి. తాజా ఆరోపణలు మార్కెట్ సెల్-ఆఫ్‌ను, దర్యాప్తును ప్రేరేపించాయి. భారత మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ ఈ ఆరోపణలపై దర్యాప్తు చేస్తోంది. ప్రస్తుతం స్వదేశంలో ప్రాజెక్టుల కోసం మూలధనాన్ని సేకరించడం అదానీకి ఇది సవాలుగా మారొచ్చు. మార్కెట్ స్పందించిన తీరును చూస్తే ఇది ఎంత తీవ్రమైన అంశమో తెలుస్తుంది. ప్రపంచవ్యాప్తంగా తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించాలనుకున్న అదానీ ప్రణాళికలకు తాజా అభియోగాలు ఆటంకంగా మారొచ్చు. ఒక అంతర్జాతీయ విమానాశ్రయాన్ని టేకోవర్ చేయడంతో పాటు వివాదాస్పద ఇంధన ఒప్పందానికి సంబంధించి ఇప్పటికే ఆయన కెన్యా, బంగ్లాదేశ్‌లో సవాళ్లను ఎదుర్కొన్నారు. ఇప్పటికే, గౌతమ్ అదానీ గ్రూప్‌తో ఉన్న రెండు కీలక ఒప్పందాలను కెన్యా అధ్యక్షుడు విలియం రూటో రద్దు చేశారు. తమ విచారణ సంస్థలు, భాగస్వామ్య దేశాలు అందించిన కొత్త సమాచారం ఆధారంగా ఒప్పందాలను రద్దు చేసినట్లు రూటో చెప్పారు. ఇక రాజకీయంగా చూస్తే ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఇప్పటికే దీనిపై మాట్లాడారు. అదానీని అరెస్ట్ చేయాలంటూ పిలుపునిచ్చారు. భారత్‌లోని ప్రభుత్వ అధికారులకు లంచం ఇవ్వడం ఇక్కడ వార్త కాదు. కానీ, అందులో పేర్కొన్న మొత్తాలు భారీ స్థాయిలో ఉన్నాయి. ఈ లంచాన్ని అందుకున్న కొంతమంది పేర్లు కూడా అమెరికా వద్ద ఉండొచ్చని అనుమానంగా ఉంది. ఇది భారత రాజకీయాల్లో కలకలం రేపొచ్చు. ఈ కేసులో ఇంకా చాలా విషయాలు బయటకు రావాల్సి వుంది.

---

ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు ప్రక్రియ మొదలైంది. ఈ బెంచ్ ఏర్పాటుకు కేంద్రానికి సిఫారసు చేస్తూ నవంబర్ 20న ఏపీ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించి సీఎం కార్యాలయం నుంచి హైకోర్ట్ రిజిస్ట్రార్ జనరల్‌కు న్యాయశాఖ కార్యదర్శి వి. సునీత లేఖ రాశారు. రాయల సీమలోని కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు ఉమ్మడి జిల్లాల నుంచి హైకోర్టులో దాఖలైన కేసులు వివరాలు ఇవ్వాలని న్యాయశాఖ కార్యదర్శి ఆ లేఖలో కోరారు. [illegible] భారతదేశంలోని ఆయా రాష్ట్రాలకు సంబంధించిన అత్యున్నత న్యాయస్థానం. ప్రతి రాష్ట్రానికీ, కేంద్ర పాలిత ప్రాంతానికీ హైకోర్టు ఉంటుంది. రెండు లేక అంతకంటే ఎక్కువ రాష్ట్రాలకు కూడా ఒకే హైకోర్టు ఉండేలా పార్లమెంటులో చట్టం చేయవచ్చు. వ్యక్తి కేసు నిమిత్తం అమరావతిలోని హైకోర్టుకి రావాలంటే 450 కిలోమీటర్ల మేర ప్రయాణించాల్సి ఉంటుంది. దీనికి చాలా సమయం, డబ్బు ఖర్చవుతుంది. అదే కర్నూలు బెంచ్ కి వెళ్లాలంటే 150 కిలోమీటర్ల ప్రయాణంతో సరిపోతుంది.

2) స్థానిక చట్ట పరిరక్షణ మెరుగవుతుంది. స్థానికంగా హైకోర్టు బెంచ్ ఉండటం వలన చట్టపరమైన సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయి. ఆర్థిక, వాణిజ్య అవకాశాలు పెరుగుతాయి. హైకోర్టు బెంచ్ ఆ ప్రాంతంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, మరియు ఇతర సహాయక సిబ్బందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పిస్తుంది. ఇది స్థానికంగా ఆర్థిక వృద్ధికి తోడ్పడుతుంది.

3) దీని ద్వారా మౌలిక సదుపాయాలు మెరుగవుతాయి. హైకోర్టు బెంచ్ ఒక ప్రాంతంలో ఏర్పాటవ్వడం

# కర్నూలులో హైకోర్ట్ బెంచ్..రాయలసీమకు ఏమిటి ప్రయోజనం ఏమిటి?

రాజ్యాంగంలోని 6వ భాగం, 5వ అధ్యాయం, 214వ నిబంధనను అనుసరించి హైకోర్టులను ఏర్పాటుచేశారు. మొత్తం భారతదేశంలో 25 హైకోర్టులు ఉన్నాయి. ఇక, హైకోర్టు బెంచ్ అంటే మెరుగైన న్యాయ నిర్వహణ కోసం విస్తరించిన శాఖ అని చెప్పుకోవచ్చు. హైకోర్టుకు మరొక ప్రాంతంలో ఏర్పాటు చేసిన విభాగం లేదా శాఖనే ఆ హైకోర్టుకి సంబంధించిన 'బెంచ్' అని పిలుస్తారు. ఒక హైకోర్టు బెంచ్‌ను స్థాపించాలంటే ఆ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్ర గవర్నర్ సమ్మతితో బెంచ్ ఏర్పాటును రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తుంది. ఈ ప్రతిపాదన తప్పనిసరిగా జస్వంత్ సింగ్ కమిషన్ సిఫార్సు చేసిన విస్తృత మార్గదర్శకాలు, ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి. అప్పుడు భారత ప్రభుత్వం ఆ ప్రతిపాదనను పరిగణనలోకి తీసుకుంటుంది. దానికి రాష్ట్ర ప్రభుత్వమే అవసరమైన మౌలిక సదుపాయాలను అందించడంతో పాటు హైకోర్టు బెంచ్ ఏర్పాటు ఖర్చులను భరించాలి. హైకోర్టు బెంచ్ పరిపాలన బాధ్యతను ఆ హైకోర్ట్ ప్రధాన న్యాయమూర్తే వహిస్తారు. హైకోర్టు ప్రధాన కార్యలయం నుంచి న్యాయమూర్తులను నియమించవచ్చు. కర్నూలును న్యాయరాజధానిగా చేస్తామని నాటి వైసీపీ ప్రభుత్వం ప్రకటించింది. హైకోర్టుని కర్నూలుకి తరలిస్తామని చెప్పింది. అయితే ఐదేళ్లలో ఆ హామీని నెరవేర్చలేదు. ప్రస్తుత ప్రభుత్వం తమ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీ మేరకు కర్నూలులో హైకోర్టు బెంచ్ ను ఏర్పాటు చేసేందుకు అడుగులు వేస్తోంది. అసలు హైకోర్టు బెంచ్ వలన కలిగే ప్రయోజనాలు ఏమిటి అంటే...1) న్యాయ సేవలను పొందేందుకు ప్రయాణించాల్సిన దూరం తగ్గుతుంది. హైకోర్టు బెంచ్ స్థానికంగా ఉండటం వలన, ప్రజలు తమ న్యాయసమస్యలను పరిష్కరించుకోవడం కోసం రాజధాని వరకు ప్రయాణించాల్సిన అవసరం ఉండదు. ఇది న్యాయ సౌకర్యాలను అందుబాటులోకి తెస్తుంది. ఉదాహరణకు అనంతపురంలోని ఒక

వలన కొత్త కార్యాలయాలు, మౌలిక సదుపాయాలు, రోడ్లు, ఇతర వసతులు అభివృద్ధి చెందుతాయి.

ఒక సారి గతంలోకి వెళితే.. 1953, అక్టోబరు1 నుండి 1956,అక్టోబర్ 31 వరకు ఆంధ్ర రాష్ట్ర రాజధాని కర్నూలు. మళ్లీ వైసీపీ ప్రభుత్వ విధానమైన మూడు రాజధానుల్లో భాగంగా 2019లో కర్నూలుని న్యాయ రాజధానిగా ప్రకటించారు. ఇప్పుడు ఇక్కడ హైకోర్ట్ బెంచ్ ఏర్పాటు చేస్తోంది ప్రస్తుత ప్రభుత్వం. 1953 నుంచి 1956 వరకు గుంటూరులో హైకోర్టు ఉండేది. ఆంధ్ర, తెలంగాణలు కలవడంతో 1956లో హైకోర్టు హైదరాబాద్‌కు తరలించారు. రాష్ట్ర విభజన తర్వాత ఉమ్మడి హైకోర్టు విభజన జరిగి అమరావతి కేంద్రంగా ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ హైకోర్టు 2019జనవరి 1 నుంచి 14 మంది న్యాయమూర్తులతో పనిచేయడం ప్రారంభించింది. 1956 నుంచి 2014 మధ్యలో తమ ప్రాంతంలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలంటూ రాయలసీమ, ఉత్తరాంధ్ర, గుంటూరుల్లో డిమాండ్లు వినిపించేవి. కానీ అవి ఎప్పటికప్పుడు బలహీనపడుతూనే ఉండేవి. ఆ తర్వాత వైసీపీ ప్రభుత్వం ఆంధప్రదేశ్‌లో మూడు రాజధానులు ఏర్పాటు చేయాలని 2019 డిసెంబరులో నిర్ణయం తీసుకుంది.. కర్నూలును న్యాయ రాజధానిగా ఏర్పాటు చేస్తామని చట్టం చేసింది. దానికి అనుగుణంగా కర్నూలులో ఏపీ హైకోర్టుతో పాటుగా వివిధ న్యాయ సంబంధిత కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని తెలిపింది. కానీ, ఇప్పుడు రాయలసీమ ప్రాంతానికి హైకోర్టు బెంచ్ ను ఏర్పాటు చేస్తామని చెప్పిన టీడీపీ ప్రభుత్వం దానికి సంబంధించిన పనుల పక్రియను ప్రారంభించింది. అందులో భాగంగా ఏపీ న్యాయశాఖ...హైకోర్ట్ రిజిస్ట్రార్ జనరల్‌కు లేఖ రాసింది.

# రేషన్ బియ్యం అక్రమ రవాణా ఇద్దరిని అరెస్ట్ చేసిన మిర్యాలగూడ పోలీసులు



**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ:** ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా పంపిణీ చేసే రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తున్న బండా సర్దార్, వల్లపు కామేశ్వరరావు అనే ఇద్దరిని అరెస్టు చేసినట్టు డీఎస్పీ కె. రాజశేఖర్ రాజు తెలిపారు. శనివారం సాయంత్రం స్థానిక పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన ఈ వివరాలను వెల్లడించా రు.గత కొన్ని రోజులుగా మిర్యాలగూడ,దామరచర్ల మండలాల్లోని పలు గ్రామాలలో అమాయక రేషన్ కార్డు దారుల వద్ద కిలోకు ?10 చొప్పున రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తూ, ఆ బియ్యాన్ని ఆంధ్రప్రదేశ్‌కు అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం అందింది. దామరచర్ల మండలం బండావత్ తండాకు చెందిన బండా సర్దార్, ఈ వ్యాపారంలో 10 సంవత్సరాలుగా పని చేస్తూ దాచేపల్లికి చెందిన వ్యక్తులకు బియ్యం విక్రయిస్తున్నాడని పేర్కొన్నారు. అక్టోబర్ 10న, అక్రమంగా తరలిస్తున్న 10 క్వింటాళ్ల బియ్యం కలిగిన అశోక్ లేలాండ్ మినీ గూడ్స్ వాహనం నరసాపురం వద్ద బోల్తా పడగా, ఒక వ్యక్తి మృతి చెందాడు. వాహనంలో ఉన్న మందపాటి నరసింహారావు, కల్లూరి లింగయ్యలను నవంబర్ 19న అరెస్ట్ చేశారు. విచారణలో, బండా సర్దార్ కూడా ఈ అక్రమ రవాణాలో కీలక పాత్ర పోషిస్తున్నట్లు వెల్లడై, శనివారం ఉదయం అతడిని పోలీసులు అరెస్టు చేశారు.నిందితులపై వాడపల్లి పోలీసులు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. వారి నుండి రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నరసింహారావు లింగయ్యలపై ఇప్పటికే రౌడీ షీట్ ఓపెన్ చేసినట్టు డీఎస్పీ తెలిపారు. నిందితులు తగిన మార్పులు చేయకపోతే పీడి యాక్ట్ కింద కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో రూరల్ సీఐ కె. వీరబాబు, ఎస్ఐ హరికృష్ణ పాల్గొన్నారు.

# వసతి గృహాల విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాం



బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) ప్రభుత్వ వసతి గృహాల్లో ఉండే విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని తెలిపిన బడంగ్పేట్ కమిషనర్ సరస్వతి. బడంగ్పేట్ కార్పొరేషన్ పరిధిలోని గుర్రం గూడ లో గల మైనారిటీ విద్యార్థుల వసతి గృహము, నాదర్ గుల్ లో గల సాంఘిక సంక్షేమ వసతి సముదాయాన్ని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశానుసారము బడంగ్ పేట్ నగరపాలక సంస్థ కమిషనర్ సందర్శించి పరిసరాలను మరియు మరుగుదొడ్లను స్నానపు గదులను శుభ్రం చేయించారు. పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించి మైనారిటీ విద్యార్థుల వసతి గృహము నందు విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది. అనంతరం దావూద్ ఖాన్ గూడ లో గల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మేయర్ చిరుగింత పారిజాత నర్సింహా రెడ్డి తో కలిసి సందర్శించి పరిసరాలన్ను శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్, సిబ్బంది పాల్గొన్నారు.



# మిర్యాలగూడ నుంచి మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి భారీ ర్యాలీ

**క్రైమ్ మిర్రర్,మిర్యాలగూడ:** నల్లగొండ జిల్లాలో శనివారం జరిగే మాదిగ,మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళనానికి మిర్యాలగూడ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున మాదిగ నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా 120 వాహనాలలో మిర్యాలగూడ, వేములపల్లి, దామరచర్ల, అడవిదేవులపల్లి సహా వివిధ మండలాల నుండి నేతలు, కార్యకర్తలు తరలివచ్చారు.సమ్మేళనంలో ఎస్సీ ఏబిసీడీ వర్గీకరణను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, మాదిగ ఉపకులాలకు సమాన ఫలాలు, రిజర్వేషన్ ప్రయోజనాలు అందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం పార్టీలకతీతంగా జరుగుతుండటం విశేషం.మిర్యాలగూడ, నకిరేకల్ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, వేముల వీరేశం సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పొలిట్ బ్యూరో సభ్యులు దైద సత్యం మాదిగ, మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, మాజీ ఎంపీటీసీ ఇజ్రాయిల్, మాజీ సర్పంచ్‌లు శ్రీనివాస్ (ఉట్లపల్లి, గూడూరు), అవంతిపురం ఎంపీటీసీ సురేష్, దైద సోము సుందరం, మచ్చ ఏడుకొండలు, ఉబ్బపల్లి కాశయ్య, ఉబ్బపల్లి రాజశేఖర్, ఉంగరాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మండలం సర్వే డేటా ఎంట్రీ కేంద్రాలను పరిశీలించిన సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ:** మిర్యాలగూడ మండలంలో నిర్వహిస్తున్న సమగ్ర సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల సర్వేలో సేకరించిన సమాచారాన్ని డేటా ఎంట్రీ కేంద్రాలలో నమోదు ప్రక్రియ ప్రారంభమైంది. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం, నాగార్జున డిగ్రీ కళాశాల, విజేత డిగ్రీ కళాశాల, రీయాన్ బిఎడ్ కళాశాలలలో డేటా ఎంట్రీ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ సర్వేలో మొత్తం 46 గ్రామపంచాయతీలలో 21,650 కుటుంబాలపై సర్వే నిర్వహించగా, సేకరించిన పత్రాలను ప్రత్యేకంగా భద్రపరిచి డేటా ఎంట్రీ కేంద్రాలకు తరలించారు. శనివారం ప్రారంభమైన డేటా ఎంట్రీ కార్యక్రమంలో ప్రతి కేంద్రానికి ఐదు కంప్యూటర్లు, ఐదు ఆపరేటర్లు నియమించబడ్డారు.విజేత డిగ్రీ కళాశాల, మండల పరిషత్ కార్యాలయ కేంద్రాలలో జరుగుతున్న ఎంట్రీ పనులను సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, “ఎంట్రీ ప్రణాళికలలో శ్రద్ధగా పనిచేసి, పొరపాట్లు దొర్లకుండా ఖచ్చితంగా నమోదు చేయాలి” అని ఆదేశించారు.సబ్ కలెక్టర్‌తో పాటు ఈ పరిశీలన కార్యక్రమంలో తహసీల్దార్ ఎన్. హరిబాబు, ఎంపీఓ మాతంగి రమేష్ పాల్గొన్నారు.





# ఎమ్మెల్యే బీఎల్ఆర్ సమీక్ష

## మిర్యాలగూడ పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ:** మిర్యాలగూడ పట్టణంలోని అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించేందుకు శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ప్రతీ వారం అధికారులతో నిర్వహించే సమీక్షా సమావేశాన్ని శనివారం తన క్యాంప్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మిర్యాలగూడ పట్టణంలో విఫలమైన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ, రోడ్ల విస్తరణ, ప్రధాన రహదారుల మరమ్మత్తులు, లైటింగ్ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. పనులు ఆలస్యం కాకుండా సమయానికి పూర్తి చేయాలని, ప్రతీ వారం పూర్తయిన పనులపై నివేదిక అందజేయాలని అధికారులను ఆదేశించారు.ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం అని ఎమ్మెల్యే బీఎల్ఆర్ అన్నారు, “పట్టణ అభివృద్ధిలో జాప్యం లేకుండా పనులను వేగంగా పూర్తి చేయడమే నా ప్రాధాన్యత. ప్రజలకు సౌకర్యాలను కల్పించడంలో ఏ మాత్రం రాజీపడేది లేదన్నారు.ఈ సమావేశంలో మున్సిపాలిటీ, పబ్లిక్ హెల్త్, నేషనల్ హైవే అధికారులతో పాటు కాంగ్రెస్ నాయకులు, బీఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు సొంత ఖర్చులతో కన్వెక్స్ మిర్రర్‌లను ఏర్పాటు చేయించిన కౌన్సిలర్ ఉషారాణి



**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** నార్సింగి లోని ప్రమాదకర జంక్షన్లలో ప్రమాదాలను అరికట్టేందుకు చొరవతో పని చేస్తున్నామని మున్సిపాలిటీ కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. శనివారం కౌన్సిలర్ తన సొంత ఖర్చులతో బ్లైండ్ కార్నర్ రోడ్ టర్నింగ్స్ బాగా కనిపించేలా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, దర్గా దగ్గర మిర్రర్ లను ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఉషారాణి మాట్లాడుతూ.. కన్వెక్స్ మిర్రర్ల వల్ల సులభమైన, సురక్షితమైన ప్రయాణాన్ని అందించేందుకు ఉపయోగపడుతుందన్నారు. వాహనదారులు జాగ్రత్తగా జంక్షన్లు, టర్నింగ్‌ల వద్ద కన్వెక్స్ మిర్రర్స్‌లో చూసి సురక్షితంగా ప్రయాణించాలన్నారు. వార్డ్ ప్రజలు ఈ అద్భుతమైన ఆలోచనను అభినందిస్తున్నట్లు వివరించారు. సమీప సమయంలో మరిన్ని క్లిష్టమైన జంక్షన్లలో వాహనదారుల అభ్యర్థన మేరకు ఇలాంటి అద్దాలను మరిన్ని ఏర్పాటు చేయిస్తానని వివరించారు. మంచి ప్రయోజనం కోసం తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, స్థానికులకు సురక్షితమైన జీవన పరిస్థితులను అందించడానికి ప్రయత్నిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ కాలనీస్ ఫెడరేషన్ ఆఫ్ బండ్లగూడ జాగీర్ ప్రధాన కార్యదర్శి నరేందర్ బాబు, మహమ్మద్ సలీం, మహమ్మద్ ఖలీల్, మహమ్మద్ మసూద్, మహమ్మద్ కరీం, గణేష్ పాండు తదితరులు పాల్గొన్నారు.






# ఎంజీఐటీలో ముగిసిన స్పోర్ట్స్ ఫెస్ట్ ఎకలవ్య-2024

**గండిపేట్(క్రైం మిర్రర్):** ఎంజీఐటీ కళాశాలలో గత రెండు రోజులుగా జరుగుతున్న జాతీయ స్దాయి ఇంటర్ ఇంజనీరింగ్ స్పోర్ట్స్ ఫెస్ట్ ఎకలవ్య%-%2024 ఘనంగా ముగిసింది. ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి.సుధాకర్‌రెడ్డి, కన్వీనర్ డాక్టర్ ఎం.బర్నబాస్, కోకన్వీనర్ పి.శంకర్‌కుమార్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి.సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఎంజీఐటీ కళాశాల ప్రతి సంవత్సరం ఈ పోటీలు నిర్వహిస్తుందన్నారు. పోటీలలో గెలుపు ఓటములు సహజమన్నారు. క్రీడల్లో పాల్గొనడం ముఖ్యమని క్రీడలు ఆడడం వలన మానసిక ఉల్లాసం, శరీర ధారుఢ్యం పెరిగి ధృడంగా ఉంటారన్నారు. ముఖ్యంగా ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు ఫిజికల్ యాక్టివిటీ చేయడం వల్ల ఎంతో లాభాలు ఉన్నాయన్నారు. ఈ పోటీలు విజయవంతంగా నిర్వహించడంలో తోడ్పాడిన టీచింగ్, నాన్‌టీచింగ్, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దివ్యంగులకు అండగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

## కొంగర సతయ్యు కు మూడు చక్రాల వాహనాన్ని అందించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండలం దన్నారం గ్రామానికి చెందిన దివ్యంగుడు కొంగర.సతయ్య గత కొన్నిరోజుల ముందు సబిత ఇంద్రారెడ్డి ని కలిసి నాకు ఒక కాలు లేనందున కర్రల సహాయంతో నవడం కాష్టంగా ఉంది నాకు మూడు చక్రాల వాహనం ఇప్పించాలని కోరగా మానవతా దృక్పథంతో ఆలోచించిన మాజీ మంత్రి,మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి స్పందించి శనివారం ముడు చేక్రాల వాహనాన్ని అందజేశారు సబితా ఇంద్రారెడ్డికి ఎల్లప్పుడు ఋణపడి ఉంటానని దివ్యంగుడు కొంగర.సత్తయ్య కృతజ్ఞతలు తెలిపరు. కార్యక్రమంలో ఈ మహేశ్వరం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పిట్టల పాండు మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి మహేశ్వరం పి.ఎ.సి.ఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి సాగు చేసిన వ్యక్తికి జైలు

సంగారెడ్డి: పంటతోపాటు పంట చేనులో గంజాయి మొక్కలు సాగిస్తే లక్షల లాభం గడించవచ్చునని భావించిన వ్యక్తికి సంగారెడ్డిలో ఐదేళ్ల జైలు శిక్షతో పాటు, రూ. 25000 జరిమానా విధిస్తూ జిల్లా న్యాయమూర్తి తీర్పునిచ్చారు. సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం పెద్దలోని గ్రామంలో మంగలి వెంకటేశం అనే వ్యక్తి గంజాయి సాగు చేశాడు. 2018 నవంబర్ 6న ఎక్సైజ్ సీఐ మధుబాబు సిబ్బందితో దాడి చేసి 36 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. గంజాయి సాగు చేసిన వ్యక్తిపై నమోదు చేసిన కేసు శనివారం సంగారెడ్డి జిల్లాలోని ఫస్ట్ అడిషనల్ డిస్టిక్ట్ న్యాయమూర్తి జయంతి గంజాయి సాగు వెంకటేశ్వర్లకు ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 25000 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. గంజాయి సాగు చేసిన వ్యక్తికి శిక్ష పడడానికి అన్ని రకాల చర్యలు చేపట్టిన ఎక్సైజ్ సీఐ మధుబాబు తో పాటు సిబ్బందిని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వి.బి. కమలహాసన్ రెడ్డి, హైదరాబాద్ డిప్యూటీ కమిషనర్ కే ఏ బి శాస్త్రి, అభినందించారు.

# ఈ ఏడాది ఇదే అతిపెద్ద ఐపీవో..!




ముంబై: సూపర్‌మార్కెట్ చైన్ విశాల్ మెగా మార్ట్ పబ్లిక్ ఇష్యూ బాటలో సాగుతున్నట్లు తెలుస్తోంది. సంబంధిత వర్గాల సమాచారం ప్రకారం డిసెంబర్‌లో ఐపీవో చేపట్టనుంది. తద్వారా రూ. 8,000 కోట్లు సమీకరించే ప్రణాళికల్లో ఉంది. పీఈ దిగ్గజం కేదారా క్యాపిటల్ అండ్ పార్ట్‌నర్స్‌కు పెట్టుబడులున్న కంపెనీ లిస్టయితే 2024 ఏడాదికి అతిపెద్ద ఇష్యూగా నిలవనుంది.

అంతేకాకుండా దేశీ ప్రైమరీ మార్కెట్లో నాలుగో పెద్ద ఐపీవోగా రికార్డులకు ఎక్కనుంది. మార్చితో ముగిసిన గతేడాది(2023%-%24) రూ. 8,912 కోట్ల ఆదాయం సాధించింది. రూ. 462 కోట్ల నికర లాభం ఆర్జించింది.

**డిసెంబర్ మధ్యలో..:** నిజానికి దేశీ స్టాక్ మార్కెట్లలో ఇటీవల నమోదవుతున్న దిద్దుబాట్ల కారణంగా నవంబర్‌లో చేపట్టదలచిన ఇష్యూని విశాల్ మెగామార్ట్ డిసెంబర్‌కు వాయిదా వేసినట్లు తెలుస్తోంది. కంపెనీ ఇప్పటికే లండన్, సింగపూర్ తదితర ప్రాంతాలలో రోడ్‌షోలపై విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లతో చర్చలు నిర్వహిస్తున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. కాగా.. వచ్చే నెల మధ్యలో చేపట్టనున్న ఐపీవోలో తాజా ఈక్విటీ జారీ లేనట్లు తెలుస్తోంది.నిధుల సమీకరణకు వీలుగా హెూల్డింగ్ కంపెనీ సంయత్ సర్వీసెస్ ఎల్ఎల్‌పీ వాటాలు విక్రయించనుంది. ప్రస్తుతం విశాల్ మెగామార్ట్‌లో సంయత్ సర్వీసెస్‌కు 96.55 శాతం వాటా ఉంది. కంపెనీ సీఈవో గుణేందర్ కపూర్ వాటా 2.45 శాతంగా నమోదైంది. సుమారు 626 సూపర్‌మార్కెట్ల ద్వారా కంపెనీ దుస్తులు, ఎఫ్ఎంసీజీ, సాధారణ వర్తక వస్తువులు తదితర పలు ప్రొడక్టులను విక్రయిస్తోంది.

# వచ్చేస్తున్నాయి.. జెప్టో కేఫ్ సర్వీసులు




న్యూఢిల్లీ: ప్రధాన నగరాల్లో కేఫ్ సేవలను విస్తరిస్తున్నట్లు క్విక్ కామర్స్ ప్లాట్‌ఫామ్ జెప్టో తెలిపింది. ముంబై, ఢిల్లీ, బెంగళూరు స్టోర్లలో 120కిపైగా కేఫ్‌లతో సర్వీసులు అందిస్తున్నట్లు వివరించింది. త్వరలో హైదరాబాద్, చెన్నై, పుణే నగరాలకు ఈ సేవలను వ్తిరించనున్నట్లు వెల్లడించింది. అధిక నాణ్యత గల ఆహార తయారీ ప్రక్రియతో 10 నిమిషాల డెలివరీని సాధ్యం చేశామని, అందుకే బలమైన కస్టమర్ స్పందనను చూస్తున్నామని కంపెనీ తెలిపింది. బ్రూయింగ్ నైపుణ్యాలను ఉపయోగించే కాఫీ మెషీన్‌లతో సహా కేఫ్‌ల కోసం అత్యాధునిక పరికరాలను నిశితంగా పరిశోధించి, తమ బృందం సేకరించిందని వివరించింది. చాయ్, కాఫీ, అల్పాహారం, పేస్ట్రీస్, స్నాక్స్ వంటి 148 రకాల ఉత్పత్తులను 10 నిముషాల్లో కస్టమర్లకు డెలివరీ చేస్తామని తెలిపింది. కొత్త నగరాలకు విస్తరించడం, ప్రతి నెలా 100కుపైగా కొత్త కేఫ్‌లను ప్రారంభిస్తున్నందున వచ్చే ఆర్థిక సంవత్సరం నాటికి రూ.1,000 కోట్ల యాన్యువల్ రన్ రేట్ సాధిస్తామని జెప్టో సీఈవో ఆదిత్ పలీచా తెలిపారు.




# ఘనంగా మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ జన్మదిన వేడుకలు..

**చింతపల్లి(క్రైమ్ మిర్రర్):**దేవరకొండ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ జన్మదిన వేడుకలను ప్రముఖ వ్యాపార వేత్త, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు వరికుప్పల వెంకట్ రాములు ఘనంగా నిర్వహించారు. మండలం కేంద్రం నందు వెంకట్ రాములు ఆధ్వర్యంలో, కేక్ కట్ చేసి, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఒకరినొకరు తినిపించుకొని తమ నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తలు బాణాసంచా కాలుస్తూ, ప్రజలకు మిఠాయిలు, పండ్లను పంచుతూ, సంబురంగా రవీంద్ర కుమార్ పుట్టినరోజును జరిపారు..ఈ సందర్బంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, బంజారా ముద్దుబిడ్డ, నిస్వార్థపరుడు, నిత్యం ప్రజల్లో ఉండే ప్రజా సేవకులు అయిన దేవరకొండ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వుండాలని భగవంతున్ని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు



# ఆగకుండా పెరుగుతున్న బంగారం ధరలు

దేశంలో బంగారం ధరల పరుగు కొనసాగుతోంది. బుధవారం (నవంబర్ 20) పసిడి రేట్లు హ్యాట్రిక్ మోత మోగించాయి. వరుసగా మూడో రోజు బంగారం ధరలు భారీగా పెరిగాయి.దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఈరోజు పుత్తడి ధరలు ఏ స్థాయిలో పెరిగాయో పరిశీలిస్తే.. హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ సహా తెలుగు రాష్ట్రాలోని వివిధ ప్రాంతాల్లో 22 క్యారెట్ల బంగారం తులం (10 గ్రాములు) ధర రూ.500 పెరిగి రూ.71,150 లకు చేరింది. అలాగే 24 క్యారెట్ల బంగారం రూ.550 ఎగసి రూ.77,620 వద్దకు పెరిగింది. బెంగళూరు, చెన్నై, ముంబై ప్రాంతాలలోనూ ఇదే రీతిలో ధరలు పుంజుకొన్నాయి.దేశ రాజధాని ఢిల్లీ విషయానికి వస్తే.. 22 క్యారెట్ల బంగారం రూ.500 పెరిగి రూ.71,300 వద్దకు చేరగా, 24 క్యారెట్ల పసిడి రూ.550 ఎగిసి రూ.77,770 వద్దకు చేరింది.






# ఇక బ్యాంకుల వంతు

## నాలుగు బ్యాంకుల్లో వాటా విక్రయించే దిశగా కేంద్రం

న్యూఢిల్లీ, నవంబర్ 19: ప్రభుత్వరంగ బ్యాంకుల్లో వాటాను విక్రయించడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతున్నది. సెబీ మార్గదర్శకాలకు లోబడి నాలుగు ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో వాటాను విక్రయించబోతున్నది. వీటిలో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్, యూకో బ్యాంక్, పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్‌లు ఉన్నాయి. వీటిలో సెంట్రల్ బ్యాంక్‌లో కేంద్రానికి 93 శాతం వాటా ఉండగా, ఇండియన్ ఓవర్‌సీస్‌లో 96.4 శాతం, యూకోలో 95.4 శాతం, పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్‌లో 98.3 శాతం వాటా ఉన్నది. మార్కెట్ రూల్స్ ప్రకారం స్టాక్ మార్కెట్లో లిట్కస్టైన సంస్థల్లో పబ్లిక్ షేరుహెూల్డర్లు 25 శాతం వాటా కలిగివుండాలనే నిబంధనకు అనుగుణంగా కేంద్రం ఈ వాటాలను విక్రయించడానికి సిద్ధమైంది. ఆఫర్ ఫర్ సేల్ రూట్‌లో విక్రయించనున్న ఈవాటాను ఎప్పటిలోగా, ఎంత శాతం వాటా విక్రయించేదానిపై ఇంకా స్పష్టత రాలేదు.

# ఫ్లయింగ్ కారును ఆవిష్కరించిన చైనా కంపెనీ



చైనీస్ ఆటోమేకర్ ఎక్స్‌పెంగ్ అనుబంధ సంస్థ అయిన ఎక్స్‌పెంగ్ ఏరోహ్ట్ ల్యాండ్ ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ పేరుతో కొత్త మాడ్యులర్ ఫ్లయింగ్ కారును ఆవిష్కరించింది. రెండు మాడ్యూళ్లను కలిగిన ఈ కారును ఇటీవలి 15వ చైనా ఇంటర్నేషనల్ ఏవియేషన్ %&% ఏరోస్పేస్ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించింది.ల్యాండ్ ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్‌లో మదర్‌షిప్, ఎయిర్‌క్రాఫ్ట్ అనే రెండు మాడ్యూల్స్ ఉన్నాయి. మదర్‌షిప్ పొడవు 5.5 మీటర్లు, ఎత్తు, వెడల్పు 2 మీటర్లు ఉంటుంది. విద్యుత్‌తో నడిచే ఈ కారు ఇది 1000 కిలోమీటర్లకుపైగా రేంజ్‌ని ఇస్తుందని కంపెనీ చెబుతోంది.ఎయిర్‌క్రాఫ్ట్ ఆరు-రోటర్, డ్యూయల్-డక్ట్ ఎలక్ట్రిక్ వర్టికల్ టేకాఫ్, ల్యాండింగ్ , తేలికైన మన్నిక కోసం కార్బన్ ఫైబర్‌ను ఉపయోగించి తయారు చేశారు. ఇందులో ఇద్దరు కూర్చునే అవకాశం ఉంది. ఎక్స్‌పెంగ్ ఈ ఫ్లయింగ్ కార్లను ఒక కొత్త ఫ్యాక్టరీలో తయారు చేస్తోంది. ఇది 10,000 యూనిట్ల వార్షిక సామర్థ్యాన్ని కలిగి ఉంటుందని, ల్యాండ్ ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ డెలివరీలు 2026లో ప్రారంభమవుతాయని కంపెనీ పేర్కొంది.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు,
నియోజకవర్గం, మండలాలవారీగా
అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది
నెంబరుకు సంప్రదించగలరు.
93934 46188

## ప్రజలంతా ప్రధాని మోడీ వెంటే

### సిఎం ఎవరన్నది కూటమి నిర్ణయిస్తుంది

### ఫలితాలపై మాజీ సిఎం ఫడ్ణవీస్ స్పందన



**ముంబై, (క్రైమ్ మిర్రర్):** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార 'మహాయుతి'కూటమి అద్భుత విజయం సాధించింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను సైతం అందని రీతిలో సీట్లు సాధించి సునామీ సృష్టించింది. ఈ అఖండ విజయంపై భాజపా సీనియర్ నేత, మహారాష్ట్ర డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడణవీస్ స్పందించారు. ప్రజలంతా నరేంద్ర మోదీ వెంటే నిలిచారనడానికి ఈ ఎన్నికల ఫలితాలే నిదర్శనమన్నారు. ఇలాంటి భారీ విజయం సాధించడంలో సహకరించిన మహిళలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనేక తప్పుడు ఆరోపణలు, బూటకపు కథనాలను ప్రచారం చేయడం, మతం ఆధారంగా ఓటర్లను వేరు చేయడం వంటి విపక్ష పార్టీల ప్రయత్నాలను జనం విఫలం చేశారన్నారు. తమ కూటమి విజయంపై ముంబయిలో విలేకర్లతో మాట్లాడారు. మహారాష్ట్ర ఓటర్లు, పార్టీ శ్రేణులు, నేతల మద్దతు వల్లే విపక్షాల 'చక్రవ్యూహం'ను విచ్ఛిన్నం చేయడంలో తాను విజయవంతమయ్యానన్నారు. ముఖ్యమంత్రి పదవి విషయంలో ఎలాంటి వివాదం లేదని.. తదుపరి సీఎం ఎవరనే విషయంపై 'మహాయుతి' నేతలు నిర్ణయిస్తారని ఫడణవీస్ స్పష్టం చేశారు. సీఎం ఏక్‌నాథ్ శిందే సారథ్యంలోని పార్టీనే బాలాసాహెబ్ ఠాక్రే నిజమైన శివసేన అని ప్రజలే చూపించారన్నారు. ఇది భాజపా విజయమన్న ఫడణవీస్.. ఇందులో తన పాత్ర చాలా చిన్నదేనని వ్యాఖ్యానించారు.

# వ్యూహాత్మకంగా బిజెపి ఎత్తులు

### ఓబిసి ఓట్ల సమీకరణలో విజయం

### మహిళలను ఆకట్టుకోవడంలోనూ పైచేయి

### మహాయతి విజయంలో వీరే కీలకం

**పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్డీయే సర్కారుకు షాకిచ్చిన మహారాష్ట్ర ఆరు నెలలు తిరగక ముందే మళ్లీ అక్కున చేర్చుకుంది. అక్కడ జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఈ కూటమి బలంగా పుంజుకొంది. విజయమే పరమావధిగా 'మహాయుతి' ప్రదర్శించిన శక్తి'యుక్తు'లు కూటమికి విజయాన్ని కట్టబెట్టాయి. మహాయుతిలో ఓట్ల బదలాయింపు సజావుగా సాగినట్లు ఫలితాలు వెల్లడిస్తున్నాయి. మరోవైపు మహావికాస్ అఘాడీలో సీట్ల సర్దుబాటు వేళ తలెత్తిన విభేదాలు ఎన్నికలపై ప్రతికూల ప్రభావం చూపాయి.**



**ముంబై, (క్రైమ్ మిర్రర్):** పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్డీయే సర్కారుకు షాకిచ్చిన మహారాష్ట్ర ఆరు నెలలు తిరగక ముందే మళ్లీ అక్కున చేర్చుకుంది. అక్కడ జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఈ కూటమి బలంగా పుంజుకొంది. విజయమే పరమావధిగా 'మహాయుతి' ప్రదర్శించిన శక్తి'యుక్తు'లు కూటమికి విజయాన్ని కట్టబెట్టాయి. మహాయుతిలో ఓట్ల బదలాయింపు సజావుగా సాగినట్లు ఫలితాలు వెల్లడిస్తున్నాయి. మరోవైపు మహావికాస్ అఘాడీలో సీట్ల సర్దుబాటు వేళ తలెత్తిన విభేదాలు ఎన్నికలపై ప్రతికూల ప్రభావం చూపాయి. కాంగ్రెస్ నిర్ణయాలకు దిల్లీ అనుమతులుండాలంటూ సంజయ్ రౌత్ విమర్శించడం, దీనికి హస్తం నేత నానా పటొలే స్పందన వంటివి ఇరు పార్టీల ఓటర్లను ఏకం కాకుండా చేశాయి. అఘాడీ కూటమిని నష్టపర్చాయి. ముఖ్యంగా మహిళ, ఓబీసీ, రైతుల అండతో బిజెపి కూటమి అధికారాన్ని నిలుపుకొంది. లోక్‌సభ ఎన్నికల్లో వ్యతిరేకతను అధిగమించి మరోసారి అధికారం చేపట్టబోతోంది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా నేతృత్వంలోని మహాయుతి సర్కారు పట్టు నిలుపుకొంది. 2019 నుంచి ముగ్గురు ముఖ్యమంత్రులు, నలుగురు డిప్యూటీ సీఎంలను చూసిన ఈ రాష్ట్ర ఎన్నికలు హోరాహోరీగా జరిగాయి. ఓబీసీ ఓట్ల సమీకరణ, ఆకర్షణీయమైన పథకాలు, మహిళల ఓట్లు విజయంలో కీలక భూమిక పోషించాయి. భాజపా, శివసేన శిందే, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ.. ఇలా మూడు పార్టీలు మెరుగైన ప్రదర్శన చేయడం కూటమి విజయానికి దోహదం చేశాయి. ఈసారి ప్రధాన పార్టీలైన భాజపా– కాంగ్రెస్ 76 సీట్లలో ముఖాముఖి తలపడ్డాయి. గత కొన్నేళ్లుగా పలుచోట్ల జరిగిన ఇలాంటి పోరులో హస్తం పార్టీ పక్షాన సానుకూల ఫలితాలు వచ్చిన సందర్భాలు అతి తక్కువ. ఈసారి ఫలితాలను జాగ్రత్తగా గమనిస్తే.. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 44 సీట్లను గెలుచుకోగా.. ఈసారి ఆ సంఖ్య గణనీయంగా పడిపోయింది. ఆ మేరకు భాజపాకు సీట్ల సంఖ్యలో పెరుగుదల కనిపించింది. మహారాష్ట్ర రాజకీయాల్లో 11 జిల్లాలున్న విదర్భలో విజయాన్ని అధికారానికి ద్వారంగా భావిస్తారు. ఇక్కడ 62 స్థానాలున్నాయి. కొన్నేళ్లుగా ఇక్కడ భాజపా ఆధిక్యాన్ని ప్రదర్శిస్తోంది. కానీ, 2019లో కొంత మెజార్టీ తగ్గింది. గత పార్లమెంట్ ఎన్నికల్లో ఇక్కడ భాజపా తీవ్రంగా దెబ్బతింది. ఫలితంగా మహావికాస్ అఘాడీ 10 మంది ఎంపీలను దక్కించుకొంది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లోనూ తమదే హవా అనుకుంది. కానీ ప్రచారం మొదలయ్యాక, ఎన్నికల దగ్గర పడ్డాక పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ముఖాముఖి తలపడ్డ స్థానాల్లో దాదాపు 40 సీట్లలో మహాయుతి విజయం సాధించింది. ఈ ప్రాంతం వ్యవసాయాధారితమైంది. పత్తి, సోయాబీన్ ప్రధాన పంటలు. కాంగ్రెస్ ఇక్కడి వారిని ఆకట్టుకొనేందుకు చేసిన ప్రచారం అంతగా ఫలితం చూపలేదు. సోయా రైతులకు రూ.7,000 మద్దతు ధర ఇస్తామని చెప్పినా ఫలితం రాలేదు. విదర్భ ప్రాంతంలోని నాగ్‌పుర్‌లో ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యాలయం ఉంది. ఆ సంస్థ ప్రభావం అక్కడా, ఆ చుట్టుపక్కల ప్రాంతాలపై బలంగా పనిచేసింది. గత ఎన్నికల్లో కమలం విషయంలో ఆర్‌ఎస్‌ఎస్ కాస్త కినుక వహించిందన్న ప్రచారం జరిగింది. ఈసారి మాత్రం వారి మద్దతు మహాయుతికి బాగా లభించినట్లు చెబుతున్నారు. ఈ ఎన్నికలను అత్యధికంగా ఓబీసీ సమీకరణ ప్రభావితం చేసిన అంశంగా చూడాలి. కీలకమైన మరాఠా ఓటర్లు మహావికాస్ అఘాడీలోని కాంగ్రెస్ వైపు కొంత మొగ్గు చూపుతున్నట్లు గ్రహించిన కమల బృందం తన వ్యూహానికి పదును పెట్టింది. మరాఠా వంటి

బలమైన వర్గం కాకుండా ఉన్న ఇతరత్రా వర్గాలన్నింటినీ భాజపా ఏకీకృతం చేసింది. ముఖ్యంగా ఓబీసీ ఓట్ల పైనే ప్రధానంగా దృష్టి పెట్టింది. భాజపా ఈ రాష్ట్రంలో 90ల నుంచే వీరిని తమ వైపు ఆకర్షించడానికి యత్నాలు మొదలుపెట్టింది. ముఖ్యంగా మాలి, ధంగర్, వంజరి వర్గాలు కమలనాథులకు అండగా ఉన్నాయి. మరాఠాలకు ఓబీసీ రిజర్వేషన్లు ప్రకటిస్తే తమ వాటా తగ్గుతుందని చాలా జాతుల్లో భయాలున్నాయి.



## మహారాష్ట్రలో మహాయతి జోరు

### తదుపరి సిఎం ఫడ్నవీస్ అంటూ ప్రచారం

### నేడు ముంబైకి కేంద్ర పరిశీలకులు

**ముంబయి, (క్రైమ్ మిర్రర్):** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో హాయుతి జోరు చూపిస్తోంది. 288 అసెంబ్లీ స్థానాల్లో 200కు పైగా సీట్లలో భాజపా కూటమి ఆధిక్యంలో ఉంది. ఈ తరుణంలో మహారాష్ట్ర తదుపరి సీఎంపై చర్చ మొదలైంది. భాజపా నేత దేవేంద్ర ఫడణవీస్‌కే ముఖ్యమంత్రి పదవి దక్కే అవకాశాలు ఉన్నాయని ఊహాగానాలు వెలువడుతున్నాయి. ఫడణవీస్ మహారాష్ట్ర సీఎంగా బాధ్యతలు స్వీకరిస్తారని భాజపా నేత ప్రవీణ్ ధరేకర్ వెల్లడించారు. అలాగే ఆయనతో మహారాష్ట్ర భాజపా అధ్యక్షుడు చంద్రశేఖర్ బవాన్కులే భేటీ కానున్నారు. మరోవైపు కమలం పార్టీ అగ్రనాయకత్వం ఆదివారం ముంబయికి కేంద్ర పరిశీలకులను పంపనుందని తెలుస్తోంది. వారు కూటమి పార్టీలతో చర్చలు జరపనున్నారు. ఈనెల 26తో మహారాష్ట్ర అసెంబ్లీ గడువు ముగుస్తున్న నేపథ్యంలో గెలిచిన కూటమి 72 గంటల్లోగా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయాల్సి ఉంది. ఇదిలాఉంటే.. నాగ్‌పుర్ సౌత్‌వెస్ట్ నియోజకవర్గం నుంచి వెలువడుతోన్న ఫలితాల్లో ఈ మాజీ ముఖ్యమంత్రి ఆధిక్యంలో కొనసాగుతున్నారు. మహాయుతిలోని భాజపా 149, శివసేన 81, ఎన్సీపీ 59

# భారీ ఆధిక్యంలో మహాయతి కూటమి

### మెజార్టీ వర్గానికే సిఎం దక్కాలని లేదు


### సిఎం ఏక్‌నాథ్ షిండే సంచలన వ్యాఖ్యలు

### అజిత్ పవార్ పేరుతోనూ పోస్టర్లు



**ముంబయి, (క్రైమ్ మిర్రర్):** మహారాష్ట్రలో బీజేపీ, శివసేన, ఎన్సీపీ కూటమి మహాయుతి కూటమి విజయ సంబరాల్లో ఉండగానే.. మహారాష్ట్ర సిట్టింగ్ సీఎం ఏక్ నాథ్ షిండే చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి. మహాయుతి కూటమి నుంచి ముఖ్యమంత్రి ఎవరు అనే విషయంపై అప్పుడే చర్చలు మొదలయ్యాయి. ఈ క్రమంలోనే షిండే చేసిన వ్యాఖ్యలు కూటమిలో కలకలం రేపుతున్నాయి. సీట్లు ఎక్కువ వస్తే సీఎం కావాలని లేదని షిండే చేసిన వ్యాఖ్యలు కూటమిలో కాక రేపుతున్నాయి. కూటమి విజయంలో షిండేదే కీలక పాత్ర అని షిండే శివసేన వర్గం బల్లగుద్ది మరీ చెబుతోంది. సీట్లకు, సీఎం పదవికీ సంబంధం లేదని, సీఎం పదవిపై మిగతా పార్టీలతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఎన్నికల ఫలితాల అనంతరం ఆయన చేసిన వ్యాఖ్యలతో కూటమిలో దుమారం రేగింది. మళ్లీ సీఎం షిండేనే అంటూ ఒకపక్క శివసేనలోని ఆయన వర్గం సంబరాల్లో మునిగిపోయింది. షిండే లేకపోతే బీజేపీకి గెలుపు లేదని శివసేనలోని షిండే వర్గం గట్టిగా వాదిస్తోంది. మహాయతి ఏర్పాటులో షిండేదే కీ రోల్ అని తేల్చి చెబుతున్న పరిస్థితి. సీఎం పదవిపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఏక్ నాథ్ షిండే చేసిన వ్యాఖ్యలపై మరాఠా రాజకీయాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. కూటమిలోని అన్ని పార్టీలు తమ పార్టీ నేతే సీఎం అంటూ ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తున్న పరిస్థితి ఉంది. కూటమిలోని శివసేన (షిండే) అధికార ప్రతినిధి సంజయ్ షిర్సత్ మాట్లాడుతూ.. ఏక్‌నాథ్‌షిండే సీఎం అనే నినాదంతోనే ఎన్నికలను ఎదుర్కొన్నట్టు చెప్పారు. షిండేను చూసే మహారాష్ట్ర ప్రజలు మహాయుతి కూటమికి ఓట్లేశారని అన్నారు. మహారాష్ట్రకు మళ్లీ షిండే సీఎం అవుతారని తాను విశ్వసిస్తున్నట్టు చెప్పారు. డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్?సీఎం అవుతారని బీజేపీ నేత ప్రవీణ్? దారేకర్? అన్నారు. బీజేపీ నుంచి ఎవరైనా సీఎం పదవి చేపట్టాల్సి వస్తే అది దేవేంద్ర ఫడ్నవీసేనని స్పష్టం చేశారు. మరోవైపు ఎన్సీపీ చీఫ్ డిప్యూటీ సీఎం అజిత్ పవార్ పేరును ఆ పార్టీ నేత అమోల్ మిట్కారీ సీఎం రేసులోకి తీసుకొచ్చారు. ఈ ఎన్నికల్లో ఎన్సీపీ కింగ్ మేకర్ అవుతుందని చెప్పారు. కాగా, పుణెలో డిప్యూటీ సీఎం అజిత్ పవార్ నెక్ట్స్ మహారాష్ట్ర సీఎం అంటూ పోస్టర్లు కూడా వెలిశాయి. ఈ పోస్టర్లను ఎన్సీపీ నేత సంతోష్ నంగారే ఏర్పాటు చేయగా.. నిమిషాల్లోనే వైరల్‌గా మారాయి.

## మహా విజయంపై చంద్రబాబు హర్షం



**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై ఏపీ సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. మహాయుతీ కూటమి చారిత్రాత్మక విజయానికి ఆయన 'ఎక్స్' వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాని మోడీ నేతృత్వాన్ని ప్రజలు నమ్మి ఇచ్చిన విజయం.. మోడీ పరివర్తనాత్మక ఆలోచనలు, వికసిత భారత్‌ను సాధించే విధానాలను ప్రజలు నమ్మారని చంద్రబాబు పేర్కొన్నారు. అనంతరం.. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే, డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌కు చంద్రబాబు ఫోన్ చేశారు. మహారాష్ట్ర ఎన్నికల్లో మహయుతి కూటమి భారీ విజయం దిశగా దూసుకెళ్తున్నది. ఇప్పటివరకు వెల్లడైన ఫలితాల ప్రకారం ఆ కూటమి 229 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా.. మహా వికాస్ అఘాడీ 51 చోట్ల లీడ్‌లో కొనసాగుతున్నది. ఇది మ్యాజిక్ ఫిగర్ 145 కంటే చాలా ఎక్కువ. మరోసారి మహారాష్ట్రలో బీజేపీ అధికారాన్ని చేపట్టబోతోంది. ఈ క్రమంలో మహాయుతి కూటమికి ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు చెప్పారు.

## వైసిపిని వీడిన మరో నేత

### పార్టీకి జయమంగళ రాజీనామా


**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత.. వైసీపీ నేతలు ఎవరిదారి వారు చూసుకుంటున్నారు. ఏపీలో పార్టీకి భవిష్యత్ లేదనే నిర్ణయానికి వస్తున్న పార్టీ నేతలు పక్క చూపులు చూస్తున్నారు. ఇప్పటికే చాలా మంది ముఖ్య నేతలు వైసీపీని వీడగా.. మరికొందరు అదే ఆలోచనలో ఉన్నారు. ఇక కొందరు నేతలైతే అసలు పార్టీలో ఉన్నారో, లేదో కూడా తెలియడం లేదు. పార్టీతో అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే కీలక నేతలు వైసీపీకి రాజీనామాలు చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు మరికొంతమంది కూడా రాజీనామాల బాట పట్టనున్నట్లు సమాచారం. తాజాగా జయ మంగళ వెంకటరమణ శనివారం రాజీనామా చేశారు. గత కొంత కాలంగా వైసీపీపై, పార్టీ అధినేత జగన్ మోహన్‌రెడ్డి వైఖరిని బాహాటంగానే నేతలు విమర్శిస్తున్నారు. ఎమ్మెల్సీ పదవికి జయ మంగళ వెంకటరమణ రాజీనామా చేశారు. మండలి ఛైర్మన్‌కు జయమంగళ వెంకటరమణ రాజీనామా లేఖ పంపించారు. అయితే భవిష్యత్తు ప్రణాళికపై తన అనుచరులతో చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. కూటమి పారీల్లోకి వెళ్తారని ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై ఆయన నుంచి స్పష్టత రావాల్సి ఉంది. ఇలా ఎందరో నేతలు ఎన్నికల తర్వాత వైసీపీకి దూరంగా ఉంటున్నారు. ఈ పరిస్థితి బట్టి చూస్తే వైసీపీ దుకాణం త్వరలోనే బంద్ అవడం ఖాయం అని పొలిటికల్ సర్కిల్‌లో టాక్ నడుస్తోంది.

## ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం


### ఏపీ, తెలంగాణలోకి కొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** దక్షిణ అండమాన్ సమీపంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశముంది. రెండు రోజుల్లో అది వాయుగుండంగా బలపడుతుందని భారత వాతావరణ విభాగం అంచనా వేస్తోంది. నేటి నుంచి ఏపీ, తెలంగాణలోకి కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది. రాయలసీమలో భారీ వర్షాలు కురవొచ్చని తెలిపింది. ఈ అల్పపీడనం తుఫాన్‌గా బలపడేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నట్లు వాతావరణ నిపుణులు చెబుతున్నారు. తర్వాత తీవ్ర వాయుగుండంగా బలహీనపడి, 27 నాటికి తమిళనాడు లేదా ఏపీలో తీరం దాటుతుందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఇక.. అల్పపీడనం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. వరి కోతలు, ఇతర వ్యవసాయ పనుల్లో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# గేమ్ చేంజర్ నుంచి మెలోడి సాంగ్





రామ్‌చరణ్ కథానాయకుడిగా శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న పాన్ ఇండియా సినిమా 'గేమ్ ఛేంజర్' . కియారా అద్వానీ కథానాయిక. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ సంక్రాంతి కానుకగా జనవరి 10న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది. ఇటీవల రిలీజైన టీజర్ సూపర్ రెస్పాన్స్ సాధించగా, విడుదలైన రెండు పాటలు చాట్ బస్టర్ లుగా నిలిచాయి. ఈ తరుణంలోనే మరో మెస్మరైజింగ్ సర్ప్రైజ్ ఇచ్చేందుకు మూవీ టీమ్ రెడీ అవుతుంది. అందరు భావిస్తున్నట్లే మూవీ టీమ్ సినిమా నుండి థర్డ్ సింగిల్ ని రిలీజ్ చేసేందుకు సిద్ధమవుతోంది. దీనిపై మ్యూజిక్ డైరెక్టర్ తమన్ ఆసక్తికర ట్వీట్ షేర్ చేశారు. ఈ సాంగ్ ని నవంబర్ 22న అనౌన్స్ చేయనుండగా, ప్రోమోని 25న, సాంగ్ ని 27న రిలీజ్ చేయనున్నారట. ఇక ఇదొక మెలోడీ సాంగ్ అని తమన్ కన్ఫామ్ చేశారు. రామ్ చరణ్ మూవీ నుండి ఒక మెలోడీ వచ్చి చాలా రోజులైంది. దీంతో శంకర్ డైరెక్షన్, తమన్ మ్యూజిక్, రామజోగయ్య శాస్త్రి లిరిక్స్ ఈ కాంబినేషన్‌లో మెలోడీ అంటే మెగా ఫ్యాన్స్ చెవులు కోసుకుంటున్నారు. ఇక లిరిసిస్ట్ రామజోగయ్య శాస్త్రి ట్వీట్ చేస్తూ.. 'విని చాలా రోజులైంది. కానీ ఇంకా నా మనసులో మారు మ్రోగుతూనే ఉంది. విన్న వెంటనే నచ్చేసే మెలోడీ' అంటూ పోస్ట్ చేశారు. అలాగే తమన్ నుండి రాబోతున్న నెక్స్ట్ లెవల్ సాంగ్ గా చెప్పుకొచ్చారు. దీంతో చరణ్ అభిమానుల్లో మరింత ఆసక్తి పెరిగింది.



# మరో డిఫరెంట్ కథతో విశ్వక్‌సేన్

## మెకానిక్ రాకీతో మెప్పించే యత్నం

మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ కెరీర్ బిగినింగ్ నుంచి కాస్త విభిన్నమైన కథలే ఎంచుకుంటున్నాడు. జయాపజయాలతో పని లేకుండా తనవంతుగా ఏదో ఒక కొత్త ప్రయత్నం చేస్తూనే ఉన్నాడు. జనాల నోటిలో తన సినిమా ఉండేలా ప్రమోషన్స్ కూడా ప్లాన్ చేసుకుంటాడు. ఇటీవల ఆయన నుంచి వచ్చిన 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' నిరుత్సాహ పరిచింది. ఈసారి ఎలాగైనా హిట్టు కొట్టాలనే తపనతో చేసిన చిత్రం 'మెకానిక్ రాకీ'. శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం కూడా కొంత డిఫరెంట్‌గా ఉందని టాక్. రాకీ అంతంత మాత్రంగా చదివే ఓ కుర్రాడు. తండ్రి రామకృష్ణ(నరేష్)కు ఓ మెకానిక్ గ్యారేజీ కమ్ డ్రైవింగ్ స్కూల్ ఉంటుంది. చదువు మీద శ్రద్ధలేకపోవడంతో రాకీ కూడా తండ్రి నడిపే షెడ్ పని చేయాల్సి వస్తుంది. తను నడిపే డ్రైవింగ్ స్కూల్‌కి రాకీ స్నేహితుడు శేఖర్ చెల్లి ప్రియా (మీనాక్షి చౌదరి) మాయ (శ్రద్ధా శ్రీనాథ్) డ్రైవింగ్ నేర్చుకోవడానికి వస్తారు. రాకీ షెడ్డు ఉన్న స్థలంపై రంకి రెడ్డి (సునీల్) కన్ను పడుతుంది. తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి ఆ స్థలం కాజేయాలనుకొంటాడు. దాన్ని అడ్డుకోవాలంటే రాకీకి రూ.50 లక్షలు కావాలి. మరి ఆ రూ.50 లక్షలు ఎలా సంపాదించాడు? రాకీ స్నేహితుడు శేఖర్ ఎందుకు చనిపోయాడు? ఇన్సూరెన్స్ పేరుతో జరిగిన స్కామ్‌లో మాయ (శ్రద్ధా శ్రీనాథ్) పాత్ర ఏంటి? అన్నది తెరపైనే చూడాలి. ఇక ఆత్మహత్యతో సినిమా ప్రారంభమవుతుంది. చనిపోయింది ఎవరు.. ఏంటి అనేది చెప్పకుండా కాసేపు అంతా సీరియస్‌గా నడుస్తోంది. ఆ తదుపరి హీరో రాకీ కథలోకి ఫన్నీగా తీసుకెళ్లాడు దర్శకుడు. మొదటిభాగం అంతా రాకీ కాలేజ్, ప్రియాతో ప్రేమ, తండ్రితో తిట్లు.. గ్యారేజ్ గొడవ, దానిని కాపాడుకోవడానికి పడే పాట్లతో ఫస్టాఫ్ ముగుస్తుంది.



# విభిన్నంగా సత్యదేవ్ జీబ్రా మూవీ

టాలెంటెడ్ యాక్టర్ సత్య దేవ్, కన్నడ స్టార్ డాలీ ధనంజయ హైలీ యాంటిసిపేటెడ్ మల్టీ స్టారర్ 'జీబ్రా' ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పద్మజ ఫిలింస్ ప్రైవేట్ లిమిటెడ్, ఓల్డ్ టౌన్ పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్ఎన్ రెడ్డి, ఎస్ పద్మజ, బాల సుందరం, దినేష్ సుందరం నిర్మించారు. ప్రియా భవానీ శంకర్, జెన్నిఫర్ పిషినాటో హీరోయిన్స్ గా నటించారు. తాజాగా ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. జీబ్రా..అనేది బ్లాక్ అండ్ వైట్ కి మెటాఫర్. బ్లాక్ మనీ, వైట్ మనీ చుట్టూ జరిగే కథ ఇది. అలాగే చివరివరకూ ఎవరు మంచి ఎవరు చెడు అనేది తెలీదు. ప్రతి ఒక్కరిలో గ్రే వుంటుంది. అందుకే టైటిల్ ఫాంట్ కి గ్రే పెట్టి, సినిమాకి జీబ్రా అనే టైటిల్ పెట్టారు. తెలుగు సినిమా ప్రేక్షకుల కోరిక నెరవేరినట్లు తెలుస్తోంది. ఎంతో టాలెంట్ ఉన్న యాక్టర్ సత్యదేవ్ కి రావాల్సినంత సక్సెస్ రాలేదు అనేది వాస్తవం. 'జీబ్రా' మూవీతో ఆయన ఆ సక్సెస్ ని అందుకున్నట్లు తెలుస్తోంది. ఓవరాల్ ట్విట్టర్ వేదికగా సినిమాకి పాజిటివ్ రివ్యూస్ కనిపిస్తున్నాయి. మంచి కంటెంట్ తో దర్శకుడు ఎంగేజింగ్ గా కథని చూపించడంలో సక్సెస్ అయినట్లు తెలుస్తోంది. ఇక యాక్టింగ్ లో ఎప్పటిలాగానే సత్యదేవ్ తో పాటు ధనుంజయ అదరగొట్టారు అంటున్నారు.క కథని ఈశ్వర్ కార్తీక్ చాలా బ్రిలియంట్ గా రాశారంటూ పొగడ్తలతో ముంచేస్తునారు. కామెడీ, సస్పెన్స్, థ్రిల్లర్, యాక్షన్ అన్ని విభాగాల్లోనూ సినిమాకి పాజిటివ్ మార్కులు వేస్తున్నారు. ఇక ధనంజయ క్యారెక్టరైజేషన్ అద్భుతంగా తీర్చిదిద్దినట్లు తెలుస్తోంది. ఇక మరికొందరు సినిమా ఫస్ట్ హాఫ్ ఓకే, సెకండాఫ్ బ్లాక్‌బస్టర్ అంటూ రివ్యూలు ఇస్తున్నారు.

# రష్మికతో ప్రేమలో పడ్డ విజయ్

## అసు విషయం చెప్పకనే చెప్పేసిన రౌడీబాయ్

రౌడీ బాయ్ 'విజయ్ దేవరకొండ' ఎట్టకేలకు రష్మికతో తన బంధాన్ని బయట పెట్టాడు. ఇటీవల రిలీజైన 'సాహిబా' సాంగ్ ప్రమోషన్స్ లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్టార్ కంపోజర్ జస్లీన్ రాయల్ తో పాటు హీరోయిన్ రాధికా మదన్ పాల్గొని విజయ్ లవ్ లైఫ్ సీక్రెట్స్ ని బయటపెట్టారు. దీంతో ఎట్టకేలకు రష్మిక, విజయ్ సంబంధం ఏంటో తెలిసిపోయింది అంటున్నారు ఫ్యాన్స్. ఇంతకీ విజయ్ ఏమన్నారంటే..÷ూలీవుడ్ సెన్సేషనల్ మ్యూజిక్ కంపోజర్ జస్లీన్ రాయల్ 'హీరీయే హీరీయే' సాంగ్ సక్సెస్ తర్వాత విజయ్ దేవరకొండ, రాధికా మదన్ కాంబినేషన్ లో 'సాహిబా' సాంగ్ రూపొందిచిన విషయం తెలిసిందే. ఈ సాంగ్ మంచి వ్యూస్ సంపాందించుకొని యూట్యూబ్ లో దూసుకుపోతున్న నేపథ్యంలో టీమ్ చిట్ చాట్ నిర్వహించారు. ఈ నేపథ్యంలోనే టీమ్ విజయ్ ని లవ్ రిలేషన్షిప్ గురించి అడిగారు. విజయ్ ఆ ప్రశ్నలకి ఆసక్తికరమైన సమాధానాలు చెప్పారు. ఆయన మాట్లాడుతూ.. 'నేను నా కో స్టార్ ఒకరితో డేటింగ్ లో ఉన్నాను. నా వయసు 35, నేను ఒంటరిగా ఉంటానని మీరు ఎలా భావించారు. రొమాంటిక్ రిలేషన్షిప్ లోకి వెళ్లేముందే నేను ఆ వ్యక్తులతో క్లోజ్ గా ఫ్రెండ్షిప్ చేస్తాను. నేను ప్రత్యేకించి డేట్‌లకు వెళ్ళాను, ఎవరితోనైతే చాలా కాలం నుండి ఫ్రెండ్షిప్ ఉంటాదో వాళ్ళతోనే బయటకెళ్తాను. నాకు షరతులు లేని ప్రేమ కావాలి. నాకు ప్రేమించడం తెలుసు, ప్రేమను తీసుకోవడం తెలుసు' అన్నారు. అయితే ఇప్పటికే రశ్మికకి, విజయ్ కి మధ్యలో మంచి స్నేహం ఉంది. దీపావళి కూడా కలిసి సెలబ్రేట్ చేసుకున్నారు. దీంతో విజయ్, రష్మికతో రిలేషన్షిప్ లో ఉన్నట్లు ఫిక్స్ చేసేస్తున్నారు నెటిజన్లు.






# పుష్ప-2 విడుదలతో పూనకం

## విశాఖలో భారీ కటౌట్ ఏర్పాటులో అభిమానులు

టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ నటిస్తోన్న పాన్ ఇండియా సినిమా పుష్ప 2 ది రూల్ సుకుమార్ దర్శకత్వం వహిస్తుండగా.. ఈయేడాది డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో ఏదో ఒక అప్‌డేట్‌తో నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. తాజాగా ఆంధప్రదేశ్‌లో అరుదైన రికార్డును ఖాతాలో వేసుకోబోతుందన్న వార్త ఒకటి ఇండస్ట్రీ సర్కిల్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఇంతకీ విషయమేంటంటే.. బన్నీ అభిమానులు వైజాగ్‌లోని సంగం శరత్ థియేటర్‌లో అల్లు అర్జున్ భారీ కటౌట్‌ను రెడీ చేస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం పెద్ద ఎత్తున కటౌట్‌ను నిర్మిస్తున్నారు. ఇది ఆంధ్రప్రదేశ్ చరిత్రలో అతిపెద్దది కావడం విశేషం. భారీ కటౌట్‌తో సరికొత్త రికార్డును ఖాతాలో వేసుకుంటుండగా.. ఆ కటౌట్‌ను చూసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు అభిమానులు. సీక్వెల్‌లో కన్నడ భామ రష్మిక మందన్నా మరోసారి శ్రీవల్లిగా సందడి చేయనుంది. ఈ చిత్రంలో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కిస్తోన్న ఈ మూవీకి రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.